


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    PEN POWER TELUGU DAILY    ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 350 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : కాకినాడ శనివారం 23 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :350 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 23 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## చైనాలో కుప్పకూలిన రైల్వే బ్రిడ్జి...
# 12 మంది మృతి

- చైనాలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలి ఘోర ప్రమాదం
- యెల్లో రివర్‌పై కుప్పకూలిన రైల్వే వంతెన
- ఘటనలో 12 మంది కార్మికులు మృతి, నలుగురు గల్లంతు
- స్టీల్ కేబుల్ ఫెయిల్ అవడమే కారణమని ప్రాథమిక నిర్ధారణ
- ప్రపంచంలోనే అతిపెద్ద స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జిగా గుర్తింపు



వివరాలు 2లో..

## గాజాలో తీవ్ర కరవు నెలకొంది
### అధికారికంగా ప్రకటించిన ఐక్యరాజ్యసమితి

- మధ్యప్రాచ్యంలో కరవును ప్రకటించడం ఇదే మొదటిసారి
- ఐరాస నివేదిక పూర్తిగా అబద్ధమని కొట్టిపారేసిన ఇజ్రాయెల్
- ఇదంతా హమాస్ చేస్తున్న తప్పుడు ప్రచారమని ఇజ్రాయెల్ ఆరోపణ
- వెంటనే కాల్పుల విరమణ జరగకపోతే పరిస్థితి మరింత తీవ్రం కానుందని హెచ్చరిక



వివరాలు 2లో..

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి మద్దతిచ్చారు
### ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై అమిత్ షా తీవ్ర వ్యాఖ్యలు

- ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ వేడెక్కిన రాజకీయాలు
- ఆయన ఇచ్చిన సల్వా జుడుం తీర్పు వల్లే నక్సలిజం పెరిగిందని వెల్లడి
- ఆ తీర్పు లేకపోతే 2020 నాటికే నక్సలిజం అంతమయ్యేదని వ్యాఖ్య
- సుప్రీంకోర్టు వేదికను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని విమర్శ



వివరాలు 2లో..



## దేశానికే ఆదర్శంగా ఏపీ 'నైపుణ్యం పోర్టల్'

- యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నైపుణ్యం పోర్టల్
- పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా పోర్టల్ ఉండాలన్న లోకేశ్
- దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీకి అనుమతించాలని ఆదేశం

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేం దుకు ప్రభుత్వం తీసుకొస్తున్న 'నైపుణ్యం పోర్టల్'ను దేశానికే ఆదర్శం గా నిలిచేలా రూపొందించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా ఈ పోర్టల్ పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో నైపుణ్య అభివృద్ధి శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్

వివరాలు 2లో..

# ఎన్డీయేలో ఉన్నాం...
## విపక్షాల అభ్యర్థికి ఎలా మద్దతిస్తాం?

- ఢిల్లీలో ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో చంద్రబాబు భేటీ
- రాధాకృష్ణన్‌కు టీడీపీ పూర్తి మద్దతిస్తుందని ప్రకటన
- ఆయన దేశం గౌరవించే వ్యక్తి అని చంద్రబాబు ప్రశంస
- గెలిచే అవకాశం లేకున్నా ఇండియా కూటమి అభ్యర్థిని నిలబెట్టడంపై విమర్శ
- ఎన్డీయేలో ఉంటూ ప్రతిపక్ష అభ్యర్థికి మద్దతివ్వలేమని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:గెలిచే అవకాశం లేదని స్పష్టంగా తెలిసినప్పటికీ, కేవలం రాజకీయాల కోసం ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని బరిలో నిలుపుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శిం చారు. ఎన్డీయే కూటమిలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలన్నీ ఏకగ్రీవంగా సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేశాయని, ఆయనకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. రాధాకృష్ణన్ తనకు పాత మిత్రుడని, దేశం గౌరవించదగిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఉపరాష్ట్రపతి పదవికే వన్నె తెస్తారని, అలాంటి వ్యక్తికి మద్దతు ఇవ్వడం ఆనం దంగా ఉందని అన్నారు."తెలుగుదేశం పార్టీ ఎన్నిక లకు ముందు నుంచే ఎన్డీయేలో ఉంది. కేంద్రంలో, రాష్ట్రంలో మేం ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వాము లుగా ఉన్నాం. అలాంటప్పుడు ప్రతిపక్షాలు మా నుంచి మద్దతు ఆశించడం సరికాదు" అని చంద్ర బాబు పేర్కొన్నారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలుగు వ్యక్తి అనే అంశంపై మాట్లాడుతూ, గెలిచే అవకాశం ఉన్నప్పుడే అభ్యర్థిని నిలబెట్టాలని అభిప్రాయపడ్డారు. గతంలో పీవీ నరసింహారావు విషయంలో తెలుగు వ్యక్తి అనే భావనతో కాంగ్రెస్‌లో లేకపోయినా టీడీపీ మద్దతిచ్చిందని, కానీ ప్రస్తుత పరిస్థితులు వేరని ఆయన వివరించారు. కూటమి ధర్మానికి కట్టుబడి ఎన్డీయే అభ్యర్థికే తమ ఓటు ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు.

### ఏపీలో ఉచితంగా స్మార్ట్ రేషన్
## కార్డుల పంపిణీ...

- ఆగస్టు 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల ఉచిత పంపిణీ
- మొత్తం 1.45 కోట్ల కుటుంబాలకు నాలుగు దశల్లో కార్డుల అందజేత
- గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో రేషన్ షాపుల వద్ద పంపిణీ
- క్యూఆర్ కోడ్, టోల్ ఫ్రీ నంబర్‌తో సరికొత్తగా స్మార్ట్ కార్డులు
- పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు టెక్నాలజీతో చెక్: మంత్రి నాదెండ్ల
- కొత్తగా 6.71 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటన



పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్‌లోని రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్త అందించింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 25వ తేదీ నుంచి నాలుగు దశల్లో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల

వివరాలు 2లో..

# అవినీతిపై సరికొత్త అస్త్రం..
### జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయి



- అవినీతిపై కొత్తగా తెచ్చిన మూడు బిల్లులను సమర్థించిన ప్రధాని మోదీ
- తీవ్ర ఆరోపణలతో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ తప్పనిసరి అని వెల్లడి
- బెయిల్ రాకపోతే 31వ రోజు పీఎం, సీఎం పదవికి రాజీనామా చేయాలి
- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయంటూ పరోక్ష విమర్శలు
- కొత్త చట్టాలంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని ఎద్దేవా
- కాంగ్రెస్, ఆర్జేడీల అవినీతిపై బీహార్ సభలో తీవ్ర స్థాయిలో ధ్వజం

వివరాలు 2లో..

# కోనసీమలో గోదావరి ఉధృతి..
### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు

- కోనసీమలో గోదావరి వరద పరిస్థితిపై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష
- అధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు
- గోదావరి ఉధృతితో నీట మునిగిన పలు లంక గ్రామాలు
- ప్రాణాలకు తెగించి పడవలపైనే ప్రజల రాకపోకలు
- సహాయక చర్యల్లో జాప్యం వద్దని మంత్రి కీలక సూచనలు



పెన్ పవర్ డెస్క్:గోదావరి నది ఉగ్రరూపం దాల్చడంతో కోనసీమ జిల్లాలో ని లంక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పెరుగుతున్న వరద ప్రవాహంతో

వివరాలు 2లో..

## వైసీపీ ముసుగు మళ్లీ తొలగింది.. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది

- ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయేకు వైసీపీ మద్దతివ్వడంపై షర్మిల విమర్శ
- బీజేపీతో తెర వెనుక అక్రమ పొత్తు కొనసాగిస్తోందని మండిపాటు
- బాబు, జగన్, పవన్ ముగ్గురూ బీజేపీకి తొత్తులేనన్న షర్మిల

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైసీపీ మరోసారి తన బీజేపీ అనుకూల వైఖరిని బయటపెట్టుకుందని, ఆ పార్టీ బీజేపీకి బీ-టీమ్‌గా పనిచేస్తోందన్నది మళ్ళీ రుజువైందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థికి మద్దతు

వివరాలు 2లో..





## యూరియా బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోంది
### ప్రభుత్వంపై కాకాని తీవ్ర ఆరోపణలు

- కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించిందన్న కాకాని
- రాష్ట్రంలో యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతోంది
- బస్తాకు రూ.200 అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపణ

వివరాలు 2లో..

- చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సదస్సు
- చరిత్రలోనే అతిపెద్ద సమావేశంగా చైనా ప్రకటన
- ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు రెండు రోజుల భేటీ
- హాజరుకానున్న ప్రధాని మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌తో పాటు 20 మంది నేతలు
- పాల్గొననున్న ఐరాస సెక్రటరీ జనరల్, ఇతర అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు
- సదస్సు ద్వారా తమ ప్రాబల్యాన్ని చాటుకోవాలని చూస్తున్న చైనా

# చైనాలో చరిత్రలోనే అతిపెద్ద సదస్సు!
## మోదీ సహా హాజరుకానున్న 20 మంది ప్రపంచ నేతలు



పెన్ పవర్ డెస్క్:చైనాలోని టియాంజిన్ నగరం ఒక భారీ అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సమావేశం ఈ నెల 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనుందని, ఇది సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా శుక్రవారం ప్రకటించింది. ఈ కీలక సమావేశానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా సుమారు 20 మంది ప్రపంచ దేశాల అధినేతలు హాజరుకానున్నారు. ఈ వివరాలను చైనా విదేశాంగ శాఖ సహాయ మంత్రి లియు బిన్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఎస్సీఓ కూటమికి ఈ ఏడాది చైనా అధ్యక్షత వహిస్తోందని, ఆతిథ్య దేశంగా నిర్వహిస్తున్న ఐదో సదస్సు ఇదేనని ఆయన తెలిపారు. ఈ సదస్సులో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారని ధృవీకరించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఈ ఎమ్మెల్యేలను మార్చాల్సిందేనా?

# కొత్తవారు వస్తారా?

కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. అయితే ప్రభుత్వ పరంగా కాదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కాదు. కేవలం ఎమ్మెల్యేల వల్లనే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ఎమ్మెల్యేలో చాలా మంది పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారు. లెక్కలేని తనం వారిలో కనిపిస్తుంది. నియోజకవర్గానికి తామే బాస్ లుగా వ్యవహరిస్తున్నారు. తాము ఎన్నికయింది ఎవరి వల్లనన్నది గుర్తించని పరిస్థితుల్లోకి కొందరు ఎమ్మెల్యేలు వచ్చేశారు. అందుకే టీడీపీ నాయకత్వానికి ఈ ఎమ్మెల్యేలతో ఇబ్బందికరంగా మారింది. నిజానికి చెప్పాలంటే చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు తలెత్తని వివాదాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి.

**నాడు ఎమ్మెల్యేలు...**

నాడు ఎమ్మెల్యేలు ఒక పద్ధతిని పాటించేవారు. నియోజకవర్గాల్లో ఎలాంటి అవినీతి పనులకు, అక్రమాలకు వేలు పెట్టేవారు కాదు. అవసరమనుకుంటే స్థానిక నియోజకవర్గ ప్రజలకు సాయం చేసి వారి మన్ననలను పొందేవారు. కాకుంటే బయట ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవడంతో పాటు ఏదో ఒక పెద్ద పైరవీని చేసుకుని తాము ఎన్నికల్లో ఖర్చు పెట్టుకున్న మొత్తాన్ని తిరిగి రాబట్టుకునే ప్రయత్నం చేసేవారు. అప్పట్లో ఇవేమీ బయటకు వచ్చేవి కావు. కానీ ఇప్పుడు ఇలా కాదు. నియోజకవర్గాల్లోనే ఎమ్మెల్యేలు దుకాణాలు తెరిచారు. ఇసుక, మద్యం ఏ విషయంలోనూ వేలు పెట్టకుండా ఉండలేకపోతున్నారు. నియోజకవర్గం ప్రజల వద్దనే చేతులు కూడా చాచేవారు కూడా లేకపోలేదు. దీనికి తోడు హంగామా, అనుచరుల ముందు ఎమ్మెల్యే అని చెప్పుకోవడానికి చేస్తున్న వీరంగం చేస్తున్నారు.

**కంట్రోల్ చేయడం ....**

వీరిని కంట్రోల్ చేయడం నాయకత్వానికి కూడా సాధ్యం కాదు. అలవాటు పడిన ప్రాణం ఊరికే ఉండదు.అందుకే ఎమ్మెల్యేలు చేసిన తప్పులను ఒక్కొక్కటిగా నాయకత్వం లెక్క పెట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసుకుంటూ పోతే చాలా మందిని చేయాల్సి వస్తుంది. అందుకే వార్నింగ్ లతో సరిపెడుతున్నారు. అయితే ప్రస్తుతం ఉన్నఎమ్మెల్యేల్లో చాలా మందికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దొరకడం కూడా కష్టమేనని అంటున్నారు. మొన్నటి ఎన్నికల్లోనే చంద్రబాబు సీనియర్ నేతలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టారు. ఈసారి ఇప్పుడు వివాదాల్లో చిక్కుకుంటున్న వారికి మాత్రం నో టిక్కెట్ అన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. కార్యకర్తల అభిప్రాయం కూడా ఇలాగే ఉండటంతో నాలుగేళ్లు వీరు ఏం చేసినా వార్నింగ్ లతో సరిపెట్టాల్సిందే. అంతే తప్ప చర్యలుండవు. అసలు చర్యలు ఎన్నికల్లోనే.

## వైసీపీ ముసుగు మళ్లీ తొలగింది.. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది

- మొదటి పేజీ తరువాయి

ప్రకటించడం ద్వారా వైసీపీ అసలు రంగు బయటపడిందని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై ఆమె ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "వైసీపీ ముసుగు మళ్ళీ తొలగింది. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది. మోదీకి దత్తపుత్రుడే అని రాష్ట్ర ప్రజలకు కుండబద్దలు కొట్టినట్లు అర్థమైంది" అంటూ ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది కూడా మోడీ పక్షమేనని స్పష్టమైందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీలన్నీ బీజేపీకి అనుకూలంగానే వ్యవహరిస్తున్నాయని షర్మిల ఆరోపించారు. "బీజేపీ అంటే... బాబు, జగన్, పవన్.. ముగ్గురు మోదీ గారి తొత్తులే. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే" అని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. టీడీపీ, జనసేన పార్టీలు తెర మీద పొత్తు పెట్టుకుంటే, వైసీపీ మాత్రం బీజేపీతో తెర వెనుక అక్రమ పొత్తు కొనసాగిస్తోందని అన్నారు. వైసీపీ తీరు రాష్ట్రంలో కూటమి పక్షాలతో కుస్తీ, ఢిల్లీలో మతపిచ్చి బీజేపీతో దోస్తీ అన్నట్లుగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైసీపీకి సిగ్గుండాలని ఆమె వ్యాఖ్యానించారు.

# యూరియా బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోంది

రాష్ట్రంలో యూరియాకు తీవ్ర కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బస్తాకు రూ. 200 వరకు అదనంగా వసూలు చేస్తూ వ్యాపారులు రైతులను దోచుకుంటుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు.

రైతులు ఎండనకా వాననకా యూరియా కోసం పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడిందని కాకాని ఆవేదన వ్యక్తం చేశారు. "బూస్టర్ డోస్ సమయంలో యూరియా అందకపోతే పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది. కానీ ప్రభుత్వం ముడుపులు తీసుకుని ప్రైవేట్ వ్యక్తులకు యూరియాను కట్టబెట్టింది" అని ఆయన ఆరోపించారు. ఒకసారి ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, మరోసారి కొరత ఉందని చెబుతూ ప్రభుత్వం పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తోందని దుయ్యబట్టారు. అసలు ఏ హోల్‌సేల్ వ్యాపారులకు ఎరువులు సరఫరా చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల వేషాలు వేసి, సెట్టింగులు ఏర్పాటు చేసుకుని మాట్లాడటం తప్ప అన్నదాతలకు చేసిందేమీ లేదని కాకాని విమర్శించారు. "రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. అతివృష్టి, అనావృష్టితో రైతులు నష్టపోతే కనీసం సమీక్షలు నిర్వహించిన పాపాన పోలేదు. ఇది రైతుల గురించి ఆలోచించని దుర్మార్గమైన ప్రభుత్వం" అని అన్నారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే) ద్వారా రైతులకు అండగా నిలిచామని, ధరల స్థిరీకరణ నిధితో ఆదుకున్నామని గుర్తు చేశారు. కానీ నేటి కూటమి ప్రభుత్వంలో నేతలు దోచుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇతరుల పథకాలను కాపీ కొట్టడం మినహా చంద్రబాబుకు కొత్తగా ఆలోచించడం తెలియదని కాకాని ఎద్దేవా చేశారు.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి మద్దతిచ్చారు

ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ రాజకీయాలు వేడెక్కాయి. విపక్ష ఇండియా కూటమి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన ఆరోపణలు చేశారు. సుదర్శన్ రెడ్డి తన తీర్పు ద్వారా నక్సలిజానికి పరోక్షంగా ఊతమిచ్చారని, ఆయన నక్సలిజం మద్దతుదారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

శుక్రవారం ఢిల్లీలో జరిగిన మనోరమ న్యూస్ కాన్‌క్లేవ్‌లో అమిత్ షా మాట్లాడుతూ, "జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి సహకరించిన వ్యక్తి. ఆయన ఇచ్చిన సల్వా జుడుం తీర్పు వల్లే దేశంలో నక్సల్ ఉగ్రవాదం ఏళ్లపాటు కొనసాగింది. ఒకవేళ ఆ తీర్పు రాకపోయి ఉంటే, 2020 నాటికే నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేవాళ్లం," అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడికి తలొగ్గి ఇలాంటి వ్యక్తిని అభ్యర్థిగా నిలబెట్టిందని, సుప్రీంకోర్టు వంటి పవిత్రమైన వేదికను దుర్వినియోగం చేసిందని ఆయన విమర్శించారు.

**ఏమిటీ సల్వా జుడుం తీర్పు?**

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులను ఎదుర్కోవడానికి 2005లో అప్పటి ప్రభుత్వం గిరిజన యువతతో 'సల్వా జుడుం' పేరుతో ఒక పౌర సైన్యాన్ని ఏర్పాటు చేసింది. వీరికి ఆయుధ శిక్షణ ఇచ్చి స్పెషల్ పోలీస్ ఆఫీసర్లుగా నియమించింది. అయితే, ఈ దళంపై మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం 2011లో చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. పౌరులకు ఆయుధాలిచ్చి ప్రభుత్వమే హింసను ప్రోత్సహించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేస్తూ సల్వా జుడుంను రద్దు చేసింది.కాగా, అధికార ఎన్డీఏ కూటమి తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఆయన తమిళనాడుకు చెందిన సీనియర్ బీజేపీ నేత.

# గాజాలో తీవ్ర కరవు నెలకొంది

## అధికారికంగా ప్రకటించిన ఐక్యరాజ్యసమితి

గాజా నగరంలో తీవ్ర కరవు స్థితి నెలకొందని ఐక్యరాజ్యసమితి (ఐరాస) శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. మధ్యప్రాచ్య చరిత్రలో ఒక ప్రాంతంలో కరువును ప్రకటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అయితే, ఈ నివేదికను ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఇదంతా హమాస్ ప్రచారం చేస్తున్న అబద్ధమని కొట్టిపారేసింది. దీంతో గాజాలో వాస్తవ పరిస్థితులపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపీసీ) అందించిన నివేదిక ఆధారంగా ఐరాస ఈ ప్రకటన చేసింది. గాజా నగరంతో సహా దాదాపు 20 శాతం ప్రాంతంలో కరవు పరిస్థితులు ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. వెంటనే కాల్పుల విరమణ జరిగి, మానవతా సాయం అందకపోతే ఖాన్ యూనిస్, దీర్ అల్-బలా వంటి దక్షిణ ప్రాంతాలకు కూడా ఈ సంక్షోభం విస్తరించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారు.జెనీవాలో జరిగిన సమావేశంలో ఐరాస సహాయ ప్రధాన అధికారి టామ్ ఫ్లెచర్ మాట్లాడుతూ, ఇది పూర్తిగా నివారించదగిన కరవు అని అన్నారు. ఇజ్రాయెల్ క్రమపద్ధతిలో అడ్డంకులు సృష్టించడం వల్లే సరిహద్దుల్లో ఆహార సరఫరా నిలిచిపోయిందని ఆయన ఆరోపించారు. "ఇది మనందరినీ వెంటాడే కరవు" అని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో ఆకలిని ఒక ఆయుధంగా ఉపయోగించడం యుద్ధ నేరమని ఐరాస మానవ హక్కుల అధికారి వోల్కర్ టర్క్ పేర్కొన్నారు.

మరోవైపు, ఐరాస నివేదికను ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా తప్పుడు, పక్షపాత నివేదిక అని పేర్కొంది. "గాజాలో కరవు లేదు. ఈ నివేదిక హమాస్ చెబుతున్న అబద్ధాలపై ఆధారపడి ఉంది" అని ఆరోపించింది. గాజాకు సహాయ సరఫరాను పెంచేందుకు తాము అన్ని చర్యలూ తీసుకుంటున్నామని ఇజ్రాయెల్ సైనిక సంస్థ 'కోగాట్' తెలిపింది.

**కరవు నిర్ధారణ ఇలా...!**

ఒక ప్రాంతంలో కరవును ప్రకటించాలంటే ఐపీసీ కొన్ని కఠినమైన నిబంధనలను పాటిస్తుంది. జనాభాలో కనీసం 20 శాతం కుటుంబాలు తీవ్ర ఆహార కొరతను ఎదుర్కోవడం, 30 శాతం చిన్నారులు తీవ్ర పోషకాహార లోపంతో బాధపడటం, ప్రతి 10,000 మందిలో ఇద్దరు పెద్దలు లేదా నలుగురు చిన్నారులు ఆకలితో మరణించడం వంటివి ఈ నిబంధనలలో ముఖ్యమైనవి. గాజాలో ఈ పరిస్థితులు ఉన్నాయని ఐపీసీ నిర్ధారించింది. అయితే, ఘర్షణల కారణంగా మరణాల సంఖ్యను కచ్చితంగా ధృవీకరించడం కష్టంగా ఉందని నిపుణులు చెబుతున్నారు.గతంలో సోమాలియా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో కరవును ప్రకటించినా, మధ్యప్రాచ్యంలో ప్రకటించడం ఇదే తొలిసారి. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడి తర్వాత మొదలైన ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు 60,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

# చైనాలో కుప్పకూలిన రైల్వే బ్రిడ్జి... 12 మంది మృతి

చైనాలో నిర్మిస్తున్న ఓ భారీ రైల్వే వంతెన నిర్మాణంలో ఉండగానే కుప్పకూలింది. యెల్లో రివర్‌పై శుక్రవారం జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో 12 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురి ఆచూకీ గల్లంతైంది.సిచువాన్-కింగ్‌హై రైల్వే ప్రాజెక్టులో భాగంగా ఈ వంతెనను నిర్మిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో సైట్‌లో ప్రాజెక్ట్ మేనేజర్‌తో సహా మొత్తం 16 మంది ఉన్నట్లు 'పీపుల్స్ డైలీ' వెల్లడించింది. స్టీల్ కేబుల్ తెగిపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని ప్రభుత్వ వార్తా సంస్థ జిన్హువా తెలిపింది. ఈ ఘటనలో పది మంది అక్కడికక్కడే మరణించగా, తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.చైనాలో రెండో అతిపెద్ద నది అయిన యెల్లో రివర్‌పై నిర్మిస్తున్న తొలి రైల్వే స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జి ఇదే కావడం గమనార్హం. అంతేకాదు, ప్రపంచంలోనే అతిపెద్ద స్పాన్ డబుల్-ట్రాక్ స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జిగానూ ఇది గుర్తింపు పొందింది. వంతెనకు చెందిన ప్రధాన ఆర్చ్ భాగం ఒక్కసారిగా నదిలో కూలిపోయిన దృశ్యాలను చైనా సెంట్రల్ టెలివిజన్ (సీసీటీవీ) ప్రసారం చేసింది. సమాచారం అందుకున్న వెంటనే వందలాది మంది సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

చైనాలో భద్రతా ప్రమాణాల అమలు బలహీనంగా ఉండటంతో ఇలాంటి నిర్మాణ ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయని విమర్శలు ఉన్నాయి. గతేడాది డిసెంబర్‌లో కూడా షెన్‌జెన్ నగరంలో ఓ రైల్వే నిర్మాణ ప్రదేశం కూలి 13 మంది కార్మికులు గల్లంతైన విషయం తెలిసిందే.

# అవినీతిపై సరికొత్త అస్త్రం..

అవినీతిపై తమ ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించబోతోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలతో అరెస్టయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు 30 రోజుల్లోగా బెయిల్ పొందలేకపోతే, 31వ రోజున తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన మూడు కొత్త బిల్లులను ఆయన గట్టిగా సమర్థించారు. శుక్రవారం బీహార్‌లోని గయలో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ తెలుసని మోదీ చురకలంటించారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ అవినీతి నిరోధక బిల్లుల పరిధిలోకి దేశ ప్రధాని కూడా వస్తారని ఆయన గుర్తుచేశారు. "ఈ చట్టం అమల్లోకి వస్తే, ఏ ముఖ్యమంత్రి, మంత్రి లేదా ప్రధానమంత్రి అయినా అరెస్ట్ అయిన 30 రోజుల్లోగా బెయిల్ తెచ్చుకోవాలి. లేదంటే వారు తమ పదవిని వదులుకోవాల్సి ఉంటుంది" అని ప్రధాని వివరించారు.

ప్రస్తుత చట్టాల ప్రకారం, ఒక చిన్న ప్రభుత్వ ఉద్యోగి 50 గంటల పాటు అదుపులో ఉంటే సస్పెండ్ అవుతాడని, కానీ ముఖ్యమంత్రులు, మంత్రులు మాత్రం జైల్లో ఉంటూ కూడా అధికార ప్రయోజనాలను అనుభవిస్తున్నారని మోదీ అన్నారు. ఇటీవల కాలంలో జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం చూశామని, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. నాయకుల తీరు ఇలా ఉంటే అవినీతిపై పోరాటం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు.

స్వాతంత్ర్యం తర్వాత 60-65 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అవినీతి కేసులు లెక్కలేనన్ని ఉన్నాయని, కానీ తమ ప్రభుత్వానికి ఒక్క అవినీతి మరక కూడా అంటలేదని మోదీ అన్నారు. బీహార్‌లోని ఆర్జేడీ అవినీతి గురించి

ప్రతి చిన్న పిల్లాడికి కూడా తెలుసని ఎద్దేవా చేశారు. అవినీతిపై పోరాటాన్ని చివరి వరకు తీసుకెళ్లాలంటే ఎవరినీ వదిలిపెట్టకూడదనేది తన గట్టి నమ్మకమని చెప్పారు. కాంగ్రెస్, ఆర్జేడీ ప్రభుత్వాలు ప్రజాధనం విలువను ఎన్నడూ గుర్తించలేదని, తమ ఖజానాలు నింపుకోవడానికే దాన్ని ఉపయోగించాయని ఆరోపించారు. అందుకే వారి హయాంలో ప్రాజెక్టులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉండేవని, ప్రాజెక్టు ఆలస్యమయ్యే కొద్దీ దాని నుంచి డబ్బులు దండుకునేవారని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.

### ఏపీలో ఉచితంగా స్మార్ట్ రేషన్

# కార్డుల పంపిణీ...

- మొదటి పేజీ తరువాయి

శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. శుక్రవారం విజయవాడ సమీపంలోని కానూరు సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, ప్రభుత్వ సేవల్లో పారదర్శకతను పెంచి, చివరి వ్యక్తి వరకు ప్రయోజనాలు అందాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 1 కోటి 45 లక్షల కుటుంబాలకు ఈ స్మార్ట్ కార్డులను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్డుల పంపిణీ ప్రక్రియను ఆయా రేషన్ దుకాణాల వద్ద గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సహకారంతో పండుగ వాతావరణంలో నిర్వహిస్తామని అన్నారు.

స్మార్ట్ కార్డు ప్రత్యేకతలు ఇవే

ఈ కొత్త స్మార్ట్ కార్డులు కేవలం గుర్తింపు పత్రాలుగా కాకుండా, అనేక భద్రతా ఫీచర్లతో వస్తున్నాయని నాదెండ్ల మనోహర్ వివరించారు. ప్రతి కార్డుపై ప్రభుత్వ అధికారిక చిహ్నంతో పాటు, కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా ఉంటాయి. మోసాలకు తావులేకుండా భద్రత కోసం ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశారు. అలాగే, వినియోగదారులు తమ సమస్యలు, ఫిర్యాదులను నేరుగా తెలియజేసేందుకు వీలుగా టోల్ ఫ్రీ నంబర్ 1967ను కూడా కార్డుపై ముద్రించారు. ఈ సాంకేతికత వినియోగం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే ఇంత భారీ స్థాయిలో టెక్నాలజీతో కూడిన కార్డులు పంపిణీ చేయడం బహుశా ఇదే తొలిసారి కావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

**నాలుగు విడతల్లో పంపిణీ ఇలా...**

కార్డుల పంపిణీని ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేసేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. నాలుగు విడతల్లో జిల్లాల వారీగా పంపిణీ షెడ్యూల్‌ను మంత్రి ప్రకటించారు.

మొదటి విడత (ఆగస్టు 25): విజయనగరం, విశాఖపట్నం, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో పంపిణీ ప్రారంభమవుతుంది.

రెండో విడత (ఆగస్టు 30): చిత్తూరు, కాకినాడ, గుంటూరు, ఏలూరు జిల్లాల్లో జరుగుతుంది.

మూడో విడత (సెప్టెంబర్ 6): అనంతపురం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లో చేపడతారు.

నాలుగో విడత (సెప్టెంబర్ 15): బాపట్ల, పల్నాడు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాల్లో కార్డుల అందజేత పూర్తవుతుంది.

## చైనాలో చరిత్రలోనే అతిపెద్ద సదస్సు!

- మొదటి పేజీ తరువాయి

వీరితో పాటు టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంటో, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్ వంటి ప్రముఖ నేతలు కూడా ఈ భేటీలో పాల్గొంటారని లియు బిన్ వివరించారు. దక్షిణాసియా నుంచి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు.అంతేకాకుండా, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్‌తో పాటు 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా ఈ సదస్సుకు రానున్నారు. ప్రస్తుతం ఎస్సీఓ కూటమిలో రష్యా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిజ్‌స్థాన్, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, బెలారస్, చైనా సభ్యదేశాలుగా ఉన్నాయి.

## దేశానికే ఆదర్శంగా ఏపీ 'నైపుణ్యం పోర్టల్'

- మొదటి పేజీ తరువాయి

నెలలో ఈ పోర్టల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని లోకేశ్ సూచించారు. ఈ సందర్భంగా అధికారులు పోర్టల్ పనితీరు, దాని లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మంత్రి పోర్టల్ డెమోను పరిశీలించారు. దేశంలో మరెక్కడా ఇలాంటి సమగ్రమైన పోర్టల్ లేదని ఆయన ప్రశంసించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో 'నైపుణ్యం పోర్టల్'ను అనుసంధానించాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు.

ఈ పోర్టల్ ద్వారా రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలు, న్యాక్, సీడాప్‌లను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీని ద్వారా ఏటా సుమారు 50 వేల మంది యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు వీలు కలుగుతుందని వివరించారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.ఇదే సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ వంటి సైన్స్ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేశారు. వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి, వారి చదువుకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు.

## కోనసీమలో గోదావరి ఉద్ధృతి..

- మొదటి పేజీ తరువాయి

ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లాలో వరద పరిస్థితిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో టెలిఫోన్‌లో మాట్లాడిన ఆయన, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వరద ముప్పు పొంచి ఉన్న గ్రామాల్లో యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. సహాయక చర్యల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని, అవసరమైతే ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యంగా భావించి, 24 గంటలూ అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని అధికారులకు మంత్రి సూచించారు. ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తోందని ఆయన భరోసా ఇచ్చారు.

మరోవైపు, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. గోదావరి పరీవాహక ప్రాంతాలు వరద నీటితో నిండిపోవడంతో అనేక లంక గ్రామాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయాయి. అయినవిల్లి మండలంలోని ముక్తేశ్వరం కాజ్‌వే వంటివి నీట మునగడంతో, స్థానిక ప్రజలు ప్రయాణాల కోసం పూర్తిగా పడవలపైనే ఆధారపడుతున్నారు. అయితే, అత్యంత ప్రమాదకరంగా ఎలాంటి లైఫ్ జాకెట్లు ధరించకుండానే ప్రయాణిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. లైఫ్ జాకెట్లు లేకుండా ప్రయాణికులను ఎక్కించుకోవద్దని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, వాటిని అమలు చేయడంలో స్థానిక అధికారులు శ్రద్ధ తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# రైతుల కోసం యూరియా బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు

**విజిలెన్స్ విభాగం**

**కాకినాడ,పెన్ పవర్, ఆగస్టు 23:**రైతులకు అత్యంత అవసరమైన యూరియా ఎరువును దాచిపెట్టడం, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక దాడులు చేపట్టింది. ఈ చర్యలు డైరెక్టర్ జనరల్ హరీశ్ కుమార్ గుప్తా, ఆదేశాల మేరకు జరుగుతున్నాయి. వ్యవసాయోత్పత్తి పెంపుదలలో యూరియాకు కీలక పాత్ర ఉన్న నేపథ్యంలో ఎరువును దారి మళ్లించడం, అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్ చేయడం రైతులకు ఇబ్బందులు కలిగించే చట్టవిరుద్ధ చర్యలని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా గోదాములు, హోల్‌సేల్ డీలర్లు, రిటైల్ షాపులపై విజిలెన్స్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. నిల్వలు, పంపిణీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి. ఏవైనా అక్రమ చర్యలు గమనించినట్లయితే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.యూరియా అక్రమ నిల్వలు లేదా దారి మళ్లింపుపై సమాచారం ఉన్నవారు సమీప విజిలెన్స్ కార్యాలయానికి తెలియజేయాలని విజిలెన్స్ శాఖ ప్రజలకు, రైతులకు విజ్ఞప్తి చేసింది. రైతుల ప్రయోజనాలను కాపాడటానికి, ఎరువులు సమయానికి అందుబాటులో ఉండేలా అందరూ సహకరించాలన్నారు.

# సీఎం చంద్రబాబు పెద్దాపురం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ షణ్మోహన్**







**కాకినాడ, స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ ఆగస్టు 23:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం పెద్దాపురం పర్యటనకు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.శుక్రవారం పెద్దాపురంలో కలెక్టర్ షణ్మోహన్ అధికారులతో కలిసి పర్యటన ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. తొలుత పెద్దాపురం 10వ వార్డులోని మ్యాజిక్ డ్రైన్‌ను పరిశీలించి, పారిశుద్ధ్య కార్మికులు, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిస్థితులు తెలుసుకున్నారు. అనంతరం హెలిప్యాడ్, స్టాల్స్ ఏర్పాటు, ప్రజా వేదిక వద్ద జరుగుతున్న పనులను జేసీ రాహుల్ మీనా, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప, ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు పెద్దాపురం పర్యటనకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా స్టాల్స్ సందర్శన, ప్రజా వేదిక సభ, లబ్ధిదారులతో ఇంటరాక్షన్, భోజన కార్యక్రమాలు తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు.కలెక్టర్ వివరాల ప్రకారం, శనివారం ఉదయం 11 గంటలకు పెద్దాపురం%-%జిరాగంపేట రోడ్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద సీఎం చంద్రబాబు దిగుతారు. అక్కడినుంచి పెద్దాపురం 10వ వార్డులో మ్యాజిక్ డ్రైన్, స్వచ్ఛ రథాలను పరిశీలించి, అనంతరం స్వచ్ఛ ర్యాలీని ప్రారంభించి ప్రజావేదిక వరకు ర్యాలీగా చేరుకుంటారు. ఆ తరువాత స్టాల్స్‌ను పరిశీలించి, ప్రజావేదికలో జరిగే సభలో పాల్గొంటారు. సభ అనంతరం పూర్ణకళ్యాణ మండపంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు. అక్కడి నుంచి తిరిగి హెలిప్యాడ్ చేరుకుని ఉండవల్లి వెళ్లనున్నారని కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో కలెక్టర్‌తో పాటు డీఆర్వో వెంకటరావు, ఆర్డీవో కె.శ్రీరమణి, డీపీవో రవికుమార్, పెద్దాపురం కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, ఎస్డీసీ జీజీహెచ్ ఎన్.శ్రీధర్, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ దేవులా నాయక్, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు



# ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు



జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం పెన్ పవర్ ఆగస్ట్ 22:** ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించి వాటిని అధిక ధరలకు అమ్మడం చట్టరీత్యా నేరమని అటువంటి వారిపై కఠిన చర్య లు గైకొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కే అచ్చ న్న నాయుడు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్లతో అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎరువుల కృత్రిమ కొరత సరఫరా అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని రకాల ఎరువులు రిక్వైర్మెంట్ 42 వేల మెట్రిక్ టన్నులు ఉండగా వీటిలో 32 వేల మెట్రిక్ టన్నులు సరఫరా కాబడిందని, 14 వేల మెట్రి క్ టన్నులు అందుబాటు లో ఉందన్నారు.3800 మెట్రిక్ టన్నులు యూరియా, డిఏపి 700 మెట్రిక్ టన్నులు పొటాషియం 1000 మెట్రిక్ టన్నులు కాంప్లెక్స్ ఎరువులు 7600 మెట్రిక్ టన్నులు బాస్వరం 1200 మెట్రిక్ టన్నులు ఉందన్నారు. ఈ నెలలో 6,000 టన్నులు సెప్టెంబర్ నెలలో 8,000 మెట్రిక్ టన్నుల ఎరువులు వస్తాయన్నారు రబి సీజన్లో 71 వేలు జిల్లాకు సరఫరా అవకాశం ఉందన్నారు. ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించే ప్రైవేట్ డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుంద న్నారు. భారత ప్రభుత్వం నిత్యావసర వస్తువుల చట్టం,1955 ప్రకారం ఎరువులను నిత్యావసర వస్తువుగా పరిగణిస్తుందన్నారు. ఈ చట్టం కింద, ఎవరైనా ఎరువుల నిల్వలను ఉద్దేశపూర్వకంగా దాచి, కృత్రిమ కొరత సృష్టించినా లేదా ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయించిన కఠిన చర్యలు,తీసుకోవడం జరుగుతుందన్నారు.నిఘా తనిఖీలు నిరంతరం వ్యవసాయ శాఖ అధికారులు, టాస్క్ ఫోర్స్ బృందాలు నిర్వహిస్తూ ఎరువుల దుకా ణాలను క్రమం తప్ప కుండా తనిఖీ చేస్తూ రైతాంగానికి ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు ప్రభుత్వం రైతు సంక్షే మానికి అత్యంత ప్రాధా న్యత ఇస్తుందనీ,కాబట్టి ఎరువుల సరఫ రాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. జిల్లాలో రైతు సేవా కేంద్రాల 68, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు 73 లలో ఎరువులు విక్ర యాలు తోపాటుగా ప్రైవేట్ డీలర్ల ద్వారా కూడా కొనసాగుతున్నా యన్నారు. రైతు సేవా కేంద్రాలు, పిఎసిఎస్ లలో ధరలు తక్కువగా ఉండ డం ప్రైవేట్ డీలర్ల దగ్గర రవాణా చార్జీల పేరిట అధిక చార్జీలు వసూలు చేయడంతో రైతుల నుండి వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో గతంలో 50 : 50 నిష్పత్తిలో ప్రభుత్వ మార్క్ఫెడ్,, ప్రైవేటు విక్రయాలు నిష్పత్తిలో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు తెచ్చిందని, ప్రస్తుతం 60 నిష్పత్తిలో మార్క్ పెడ్ (ప్రభుత్వ పరంగా) 40 నిష్పత్తిలో ప్రైవేట్ వారి ద్వారా విక్రయాలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్క్ఫెడ్ ఏడి మంజుల,జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లా సహకార అధికారి రాధాకృష్ణ వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్ర వాతావరణంలో వెటర్నరీ ట్రైలిస్





**ఏలూరు ఆగస్టు 22 పెన్ పవర్:** గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు వైద్యం అందించేందుకు వైద్యం చేసే సమయంలో వినియోగించే ట్రైలిస్ అపరిశుభ్ర వాతావరణంలో ఉన్నాయి. డిస్పెన్సరీలు లేని చోట గ్రామాల్లో పశువుల వైద్యం కొరకు పశుసంవర్ధక శాఖ వీటిని ఏర్పాటు చేసింది. వైద్యం చేసే సమయంలో పశువులు కదలకుండా ఉండడానికి ఏర్పాటు చేశారు. కానీ వైద్యం కొరకు పశువులను తీసుకువచ్చే పాడి రైతు ఈ ట్రాలీలలోకి తీసుకురావడానికి రైతులు ఈ ట్రాలీలలోకి తీసుకురావడానికి అనువుగా లేక ట్రై లిలలో మొక్కలు ఏపుగా పెరిగి వైద్యానికి ఆటంకం కలిగిస్తున్నాయి. దీంతో వైద్యులు రోడ్లపైనే వైద్యం చేసి పంపిస్తున్నారు. గ్రామాల్లో టైలీల పరిశుభ్రతను పట్టించుకోవాల్సిన వెటర్నరీ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవడం పోవడంతో ఇది అపరిశుభ్రంగా వైద్యానికి ఆటంకాలు కలిగిస్తున్నాయి. దెందులూరు మండలం గోపన్నపాలెం, పెదపాడు మండలం ఏపూరు, మండల కేంద్రం భీమడోలు సచివాలయం-2 లోను ఈ పరిస్థితి నెలకొంది. ఏహెచ్ఎలు వీటి పరిశుభ్రతపై దృష్టి సారించకపోవడంతో పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రతతో నిండిపోయాయి. దీనివలన గ్రామాల్లో వైద్యం కొరకు తమ పశువును తీసుకువచ్చిన పాడి రైతు కు ఇబ్బందులు తప్పడం లేదు. వీటిని పర్యవేక్షించాల్సిన వెటర్నరీ సజ్జనలు కూడా శ్రద్ధ తీసుకోవడం లేదని పలు గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు.

# మాజీ మంత్రి కన్నబాబు కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా ప్రతినిధులు

**కాకినాడ రూరల్, ఆగస్టు 23 పెన్ పవర్:** మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి కీర్తిశేషులు కురసాల సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా పలువురు ప్రజా ప్రతినిధులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, డిసిసిబి చైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, సీనియర్ రాజకీయ నేత మారిశెట్టి రాఘవయ్య, సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ కన్నబాబు నివాసానికి వెళ్లి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "కురసాల సత్యనారాయణ అందరితోనూ సన్నిహితంగా మెలుగుతూ ఒక పెద్ద దిక్కుగా నిలిచారు. అలాంటి మహానుభావుడు ఇక లేరనడం చాలా బాధాకరం" అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ముఖ్యంగా కన్నబాబు సోదరుడు కళ్యాణ్ కృష్ణకు ఓదార్పు తెలిపారు.



# డిగ్రీ కళాశాల సాధించిన ఎమ్మెల్యే అయితాబత్తుల



ఉత్తర్వులు జారీ చేసిన కార్యదర్శి కోన శశిధర్

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 22:** నియోజకవర్గ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో అధిక ఫీజు లతో నలిగిపోతున్న పేదల విద్యార్థులకు ఊరట లభించింది. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు దశాబ్ద కాలంగా కంటున్న కళకు ప్రతి రూపం ఏర్పడింది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేస్తూ కార్యదర్శి కోనా శశిధర్ ఉత్తర్వులు జారీ చేసారు.జి. ఒ ఎం ఎస్ 64 విడుదల చేశారు. అమలాపురానికి డిగ్రీ కళాశాల సాధించాలని ఎమ్మెల్యే ఆ నందరావు 2014 లో ప్రయత్నం చేశారు.ఆ తదుపరి మాజీ మంత్రి విశ్వరూప్ ఎటువంటి ప్రయత్నం చేయలేదు. 2024 లో ఎమ్మెల్యే అయిన నాటి నుంచి ఆనందరావు పట్టువదలను ప్రయత్నం చేశారు.మంత్రి లోకేష్ తో అమలాపురంలో ఉన్న పరిస్థితులు వివరించి డిగ్రీ కళాశాల సాధనలో ఎనలేని కృషి చేశారు.ఈ కళాశాలను పేరూరు హై స్కూల్ గ్రౌండ్ లో నిర్మించనున్నారు.

# సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే నెహ్రూ చిత్ర పటాలకు పాలాభిషేకం

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 22:** గండేపల్లి మండలం తాళ్లూరు పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతులకు ప్రభుత్వం రూ.52 కోట్లు విడుదల చేసిన సందర్భంగా శుక్రవారం తాళ్లూరు లిఫ్ట్ వద్ద పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు ఆధ్వర్యంలో రైతులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను రైతులందరూ కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా పుష్కర అంతర్భాగమైన తాళ్లూరు లిఫ్ట్ సిమెంట్ పైపులు పూర్తిగా పాడై 31 వేల ఎకరాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో గత ఎన్నికల్లో చంద్రబాబు జగ్గంపేట ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు తాళ్లూరు లిఫ్ట్ పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసేందుకు హామీ ఇవ్వాలని కోరడం ఆయన వెంటనే స్పందించి హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి ఈ విషయాన్ని అనేకసార్లు రాజధాని వెళ్లి ముఖ్యమంత్రిని, ఇరిగేషన్ మంత్రిని కలిసి నిధులు కోరానన్నారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి 52 కోట్లు నిధులు మంజూరు చేసి క్యాబినెట్ ఆమోదం పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, అడప భారత్, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, బుర్రి సత్తిబాబు, సుంకవిల్లి రాజు, బొల్లం రెడ్డి రామకృష్ణ, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు, అవసరాల బాలసుబ్రమణ్యం, బద్దిరెడ్డి అచ్చన్న దొర, దాపర్తి సీతారామయ్య, కురుకూరివీర వెంకట చౌదరి, యర్రం శెట్టి బాబ్జి, శిలామంతుల వీరబాబు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# వరద తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలి







• డిఆర్వో కొత్త మాధవి

**అమలాపురం. పెన్ పవర్ ఆగస్టు 22:**వరద ప్రభావం తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలని డిఆర్ఓ కొత్త మాధవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమలాపురం నియోజవర్గం అల్లవరం మండలం స్థానిక మండల పరిధిలోని పల్లిపాలెం, బోడసకుర్రు గ్రామాల్లోని వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి వరద ఎక్కువైతే సహాయక చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధం కావాలన్నారు.వరద తాజా పరిస్థితిపై స్థానిక అధికారులతో సమీక్షించారు.గోదావరి వరద ప్రభావం తగ్గే వరకు అధికారులు అంతా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.వరద తాజా పరిస్థితి,పై రెవిన్యూ విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, ఫిషరీస్, ఐసిడియస్, తదితర శాఖల అధికారులతో చర్చించారు. 8, 9 నెలల గర్భిణీ స్త్రీలను సమీప పిహెచ్సీ, సిహెచ్సి లకు తరలించాలని, ఒక్క గర్భిణీ కూడా ఇంటి వద్ద ఉండకుండా మరొక సారి పరిశీలన చేసుకోవాలన్నారు. నివాస ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భరోసాను ఇచ్చారు. విద్యుత్తు సరఫరా నిత్యవ సరాలు సహాయక భద్రత చర్యల కొరకు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలలోని లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో సీజనల్ వ్యాధుల నియంత్రణ ఫీవర్ సర్వే ముమ్మరంగా సాగుతుందన్నారు.నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం,చేపలు పట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయరాదన్నారు సూచించారు. ముంపు బారినపడిన కాజువే లు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు. ముంపు ప్రాంత వాసులకు రక్షిత మంచి నీటి సరఫరాలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. ఇప్ప టికే మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను ఆయా నివాస ప్రాంతాల రేషన్ దుకా ణాలలో సిద్ధంగా ఉంచామన్నారు.పల్లి పాలెంలో రేషన్ డిపో ను సందర్శించి నిల్వలను పరిశీలించారు.వరద హెచ్చరికలకు అనుగుణంగా వరద పరిస్థితి పై స్థానిక బృందాలు సహాయక చ ర్యలు చేపడతాయన్నరు.ప్రజలు ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా, స్థానిక అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందించడం జరుగు తుందని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరసింహారావు,అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ సి హెచ్ వి భరత లక్ష్మి, వైద్యులు డాక్టర్ స్పందన స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మునిగినది అమరావతి కాదు

# వైసీపీ పార్టీ భవిష్యత్.



**మండపేట.పెన్ పవర్.ఆగస్టు 22** :చంద్రబాబు విజనరి తో రాజధాని అమరావతి నిర్మాణం తో రాష్ట్ర యువతకు భవిషత్తు. సల్మాన్ హుస్సేన్ తెలుగుదేశం రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి. టీడీపీ కార్యాలయం మండపేట: జగన్ సొంత ఆడ్డ పులివెందులలో ఇటి వల్ల జరిగిన ఎన్నికలలో వైస్సార్ పార్టీ డిపాజిట్ రాక పార్టీ పరిస్థితి అయోమయం లో పడింది.భారత్ దేశ రాజకీయ పండితుల చూపు చంద్రబాబు అమోఘమైన సుపరిపాలన చూసి ఆశ్చరయ్య పోతున్న సమయం లో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమ్మలు సూపర్ సిక్స్ పథకాలు అమలు సూపర్ హిట్ గా ప్రజలలోకి వెళ్లడంతో చటికిలప డిన వైస్సార్ శ్రేణులు. రాబోయే రోజులలో వైస్సార్ పార్టీ మునిగిపోయే నావలా గల్లంతు అవడం ఖాయం.

మునిగింది పార్టీ పరువు పులివెందుల లో అయితే రాజధాని అమరావతి ములగింది అని మతి బర్మించి గగ్గోలు పెడుతున్న వైసీపీ అధిష్టానం.

ఫేక్ ప్రచారలకు అడ్డా గా మారిన వైస్సార్ పార్టీవారి కి సమాజం మీద గౌరవం, రాష్టం మీద ప్రేమ అభిమానం ఏకోసన కనబడడంలేదు,వైస్సార్ పార్టీ కుటిల రాజకీయా క్రీడ కు రాష్ట్ర భవిష్యత్, భవితరాల భవిషత్తు సర్వనాసననీకె జగన్ కంకణం కట్టు కున్నాట్లు కనబడుతుంది.

ఆందుకే సైకో 5 సం "పరిపాలన లో వరదల సమయములో అతి వేగముగా ప్రవహించే వరద నీటి లో 2 భారీ పడవలను నీటీ ప్రవాహ%శీ%లో వదిలి విజయవాడ కృష్ణ బ్యారేజ్ డి కొట్టి బ్యారేజ్ను డేమేజ్ చేసి రాజధాని అమరావతి ములిగిపోతే చంద్రబాబు పరిపాలన విజయవంతం కా కుండ చంద్రబాబు పరిపాలన మీద బుర్రద చల్లి ఆప్రరిస్ట పాలు చేయవచ్చని సైకో జగన్ పన్నీన పన్నాగము వికటించి%శీ%దీ.శాసనసభ ఎన్నికలలో అతి ఘోరం గా ప్రజలు ఓడించిన తన సైకో పిచ్చి చేష్టలతో మరల ప్రజలను తప్పు దోవ పట్టిడి%శీ%చడానికి పెయిడ్ మీడియా మాధ్యమల ద్వార్రా రాజధాని అమరావతి మునిగింది అంటుఫేక్ ప్రచారంనికి తెరలేపుటున్నరు.

ఎక్కడో పాకిస్తాన్ దేశంలో వరద నీటిలో ములిగిన ప్రాంతాలను రాజధాని అమరావతి లోనే ఆ మునిగిన చెరువులు ఉన్నట్లు చూపించడం వాళ్ల సైకో మైండ్ గేమ్ కు పరాకాష్ట.సాధారణముగా కురిసే వర్షలకు వర్షం నీరు పంటభూ ములలో ఉండడం సహజం.

జగన్ మీడియా మాధ్యమాలలో వచ్చిన వార్తలు నిజమే అయితే రాజధాని అమరావతి లో ఉన్న తాడేపల్లి ప్యాలస్ ను ముంపు ప్రాంతాము లో ఎందుకు జగన్ నిర్మాణం చేసుకున్నాట్లు

ఈ 5 సం"మునిగిన నీటిలో నుండే పరిపాలన చేస్తూ తన శాడిస్ట్ బ్యాచ్ తో రాజధాని అమరావతి నుండీ జగన్ సైకో బ్యాచ్ మర్రపడవలపై తిరుగుతూ పరిపాలన సాగించరా ?

ఇకనైనా రాష్ట్రప్రజల కోసం మనుషూలు గా మార్పు చెంది భావి తరాల భవిషత్తు కోసం రాష్ట్ర ప్రజలు కోసం పనిచెయలి, మీ మైండ్ గేమ్సకు బోర్లా పడే అమాయక ప్రజలు ఎవరు లేరని, ఇకనైనా వైసీపీ పార్టీ తమ తప్పులు తెలుసుకొని మెలగలని మర్రో సారి ప్రజా అగ్రహ%శీ% చవి చూడవలసి ఉంటదని తెలియజ్ స్తూన్నాను.

## మునిగిపోయేది కూటమి ప్రభుత్వం.



కౌన్సిలర్ మందపల్లి రవికుమార్.

**మండపేట. పెన్ పవర్ ఆగస్ట్ 22** :త్వరలో మునిగి పోయేది కూటమి ప్రభుత్వం అని మండపేట 8వ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ అన్నారు. టీడీపీ నాయకులు సల్మాన్ హుస్సేన్ తన ద్వంద వైఖరి, మేకపోతు గాంభీర్యం ప్రదర్శించకుండా ఉంటే మంచిదని హెచ్చరించారు. నిజానికి మునిగిపో యేది కూటమి ప్రభుత్వమే అన్నారు. ఇటీవల సాక్ష్యాత్తు సల్మాన్ నోటితోనే తమ పార్టీ వైఫల్యాలను బయటపెట్టారన్నారు. అర్హులకు పింఛన్లు తీసేయడం మంచిది కాదని ఏడ్చి గగ్గోలు పెట్టారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తారన్నారు. వాళ్ళు ఏమైనా అమాయకులు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ప్రజలు తెలివైన వాళ్ళనీ వారికి అన్నీ తెలుసన్నారు. వారి పార్టీ వైఫల్యాలను వారే బయటపెట్టినందుకు అభినందిస్తున్నాననీ పేర్కొన్నారు. ఆయన చెప్పింది అక్షరాల నిజమన్నారు. వారి పార్టీ అర్హులకు అన్యాయం చేస్తూ తూతూ మంత్రంగా పథకాలు అమలు చేస్తూ లేని గొప్పలు చెప్పుకుంటుందనీ విమర్శించారు. ఒకప్పుడు షరతులు లేని పథకాలు అమలు చేస్తాం అన్నారనీ నేడు ప్రతి పథకంలోనూ ఏరివేత పెట్టీ తీవ్ర అన్యాయం చేస్తున్నారనీ విమర్శించారు. ఇందుకు వారి ప్రకటనలే సాక్ష్యమన్నారు. ఆయన ప్రకటనతో అయినా కూటమి నేతలు అందరూ సిగ్గు తెచ్చుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రజలు వైసిపి కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుసుకోవాలనీ హితవు పలికారు.

## వాడపల్లిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు -

# పోటెత్తిన మహిళా భక్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 22**:డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం పురస్కరించుకుని శుక్రవారం ఉదయం విశేషంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించబడ్డాయి. వందలాది మహిళా భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో వ్రతపూజల్లో పాల్గొన్నారు.

వ్రతంలో పాల్గొన్న మహిళలకు దేవస్థానం వారు వరలక్ష్మి రూపును అందజేశారు. భక్తులకు ప్రసాదంగా పులిహోర, లడ్డు వితరణ చేశారు. ఉదయం స్వామివారికి అష్టోత్తర పూజ, శ్రీ లక్ష్మి సహిత వెంకటేశ్వర హోమం నిర్వహించగా, అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ఈ కార్యక్రమాన్ని దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు స్వయంగా పర్యవేక్షించారు. పూజా కార్యక్రమం అనంతరం ఏడు వారాల వెంకన్న స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వినాయక చవితి మండపాలకు పోలీస్ అనుమతులు తప్పనిసరి



**మండపేట. పెన్ పవర్ ఆగస్టు 22 :** వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా మండపాల ఏర్పాటుకు సంబంధిత నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ అనుమతులు తీసుకోవాలని రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ విజ్ఞప్తి చేశారు. మండపాల ఏర్పాటుకు ఎటువంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని, కేవలం అనుమతులు పొందితే సరిపోతుందన్నారు.

ఆన్‌లైన్ ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించామని డీఎస్పీ వివరించారు. సింగిల్ విండో విధానం ద్వారా వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని చెప్పారు. వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించాలనుకునే కమిటీ సభ్యులు %ర్తుఘఅవంప్త్రభ్యిఖజ.అవ్% వెబ్‌సైట్ ద్వారా కొత్త దరఖాస్తు క్లిక్ చేసి, మొబైల్ నంబర్ నమోదు చేసి ఓటీపీ వెరిఫికేషన్ పూర్తి చేయాలని సూచించారు. దరఖాస్తులో నిర్వాహకుల పేరు, మొబైల్ నంబర్, ఇమెయిల్, చిరునామా, అసోసియేషన్, కమిటీ సభ్యుల వివరాలు, వారి ఫోన్ నంబర్లు నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. అలాగే మండపం స్థలం, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, నిమజ్జనం తేదీ, ఉపయోగించే వాహనాలు తదితర వివరాలు పొందుపరచాలని తెలిపారు. దరఖాస్తు అనంతరం సంబంధిత ప్రాంగణాన్ని పోలీసులు పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారని డీఎస్పీ రఘువీర్ తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## గాజుల అలంకరణతో శ్రీ సుబ్బాలమ్మ అమ్మవారి దర్శనం



**అమలాపురం. పెన్ పవర్ ఆగస్టు 2:** శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో భక్తులు పట్టణంలోని శ్రీ సుబ్బాలమ్మ అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకు న్నారు..శ్రీ సుబ్బాలమ్మ నూకాలమ్మ రాజ్యలక్ష్మి ఆలయ అభివృద్ధి కమిటీ, కార్యనిర్వహణ అధికారి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు..అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ నిర్వహించారు.

## అందరివాడు మెగాస్టార్ చిరంజీవి

• ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు



**అమలాపురం. పెన్ పవర్ ఆగస్టు 22:**కోట్లాదిమంది అభిమానుల హృదయాలను తన విలక్షణమైన నటనతో గెలుచుకున్న మెగాస్టార్ చిరంజీవి అందరివాడని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. తెర మీదే కాదు తెర వెనక కూడా ఎన్నెన్నో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తున్న రియల్ హీరో పద్మవిభూషణ్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా అమలాపురం గడియారస్తంభం వద్ద మెగాభిమానులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలలో పాల్గొని ఆయన మాట్లాడారు.మెగా అభిమానుల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు,నామన రాంబాబు,చిరంజీవి ఫాన్స్ అధ్యక్షులు నల్లా చిట్టిబాబు, యేడిద శ్రీను,నల్లా రాంబాబు, జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ,నల్లా శ్రీధర్,మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జీ,మాజీ జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ,మెట్ల సత్య,ఇసుకపట్ల రఘుబాబు, అకేటి పెద్ద,బొర్రా వెంకటేశ్వరరావు,ఆకుల బుజ్జి,కంచిపల్లి అబ్బులు, దున్నాల దుర్గా,పిండి రాజా,ఆశెట్టి ఆదిబాబు,నల్లా మల్లిబాబు, కొప్పుల నాగ మానస,పేరూరి విజయలక్ష్మి చిరంజీవి యువత, అభిమానులు పాల్గొన్నారు.

## పట్టణం లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**అమలాపురం.పెన్ పవర్ ఆగస్టు 22:** పట్టణం లోని దేవాంగులు వీధిలో వేంచేసియున్న శ్రీ సుబ్బాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శ్రావణ మాస చివరి శుక్రవారం నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమంలో దాదాపు 900 మంది పాల్గొన్నారు. అర్చకులు కాల్దారి శర్మ. పర్యవేక్షణలో పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఇటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో ఆర్ రఘు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటులు చేశారు.

ఆలయ చైర్మన్ అప్పన వీరన్న. పెద్దిరెడ్డి సాయి పుల్లయ్య నాయుడు, యుర్రం శెట్టి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దాసరి రాముని జనసేన నాయకులు పరామర్శించిన లింగోలు పండు



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 22 :**కాపు ఉద్యమ నాయకులు దాసరి రాము కుమార్తె కుమారి శేషా సాయి ప్రియాంక 22 ఏళ్ళ వయసులో క్యాన్సర్ తో పోరాడి అకాల మరణం చెందడం దురదృష్టకరం అని జనసేన నాయకులు లింగలు పండు పేర్కొన్నారు...

గుంటూరు లోని వారి స్వగృహం నందు జనసేన నాయకులు లింగోలు పండు , దాసరి రాము ని పరామర్శించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.?

## ఆశ్రమ పాఠశాల బాలికలతో పనులు చేయించలేదు. వక్రీకరించారు హెచ్.ఎం డి.శాంతిమతి....

**అడ్డతీగల ,పెన్ పవర్ ,ఆగస్టు 22:** గత సంవత్సరం స్వర్ణాంధ్ర ,స్వచ్ఛఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమంలో తీసిన ఫోటోలను,గత మంగళవారం ఆశ్రమ పాఠశాల బాలికలతో పనులు చేస్తున్నారు, అంటూ ఆ ఫోటోలను వక్రీకరించారని ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం డి. శాంతమతి తెలిపారు. తమ పాఠశాలలో పిల్లలతో ఇటువంటి పనులు ఎప్పుడూ చేయించలేదని ఇటువంటి ప్రచారాలు చేయడం వల్ల స్కూల్లో చదివే పిల్లలు భవిష్యత్తు దెబ్బతింటుందని దయచేసి ఇటువంటి ప్రచారాలు ఎవరు చేయవద్దని హెచ్.ఎం శాంతి మతి తెలిపారు.



## పుష్కర ఎత్తిపోతల పథకం పునర్నిర్మాణానికి నిధులు మంజూరు పట్ల హర్షం.

- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలిపిన పాఠంశెట్టి సూర్యచంద్ర..



**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 22:**శిధిలావస్థలో ఉన్న తాళ్లూరు పుష్కర ఎత్తుపోతల పథకం పునర్నిర్మానానికి గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో 52 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల సామాజిక ఉద్యమకారుడు, జగ్గంపేట స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర హర్షం వ్యక్తం చేశారు. పైపులైన్ లీకేజ్,మోటార్ల రిపేర్లుతో పాటు పలు సమస్యలతో 2023వ సంవత్సరంలో సుమారు 30 వేల ఎకరాలలో పంటలు పండకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం మరుపురాని సంఘటన అని అన్నారు.ఎట్టకేలకు పథకం పునర్నిర్మాణానికి 52 కోట్లు నిధులు మంజూరు చేసిన ముఖ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు,తాళ్లూరు పుష్కర ఆయకట్టు రైతులు పక్షాన పాఠంశెట్టి సూర్యచంద్ర హృదయపూర్వక అభినందనలతో పాటు, కృతజ్ఞతలు తెలియజేసారు.

# జిల్లా స్థాయి క్విజ్ పోటీలు





**అమలాపురం.పెన్ పవర్ ఆగస్టు 22 :**డా. బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువతలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన పెంచేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమములో బాగంగా హెచ్.ఐ.వి./ఎయిడ్స్, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లు,మాదకద్రవ్య దుర్వినియోగంపై జిల్లా స్థాయి క్విజ్ పోటీలను జిల్లాలో గల జూనియర్ కళాశాల పిల్లలకు మిరియం జూనియర్ కళాశాల నిర్వహించుట జరగినది. కళాశాల నుండి ఎంపిక చేసిన ఇద్దరు విద్యార్థిని విద్యార్థులను పాల్గొనే అవకాశము కల్పించుట జరిగినది.ఈ కార్యక్రమములో డా. సి.హెచ్.వి. భారత లక్ష్మీ, లెప్రసీ, ఎయిడ్స్ , టి.బి. అధికారి మరియు పి. బాలాజీ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, ఏ. బుజ్జి బాబు, జిల్లా సూపర్వైసర్ వారి ఆద్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమము లో బాగముగా విద్యార్దిని విద్యార్దులను ఉద్దేశించి డా. సి.హెచ్.వి. భారత లక్ష్మీ, జిల్లా లెప్రసీ,ఎయిడ్స్ %ಡ% టి.బి. అధికారి వారు మాట్లాడుతూ డా. బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువత హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లాను "హెచ్.ఐ.వి./ఎయిడ్స్ రహితముగా" చేసేందుకు కృషి చేయాలని తెలియజేశారు. అంతే కాకుండా జిల్లా స్టయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విజేతలుగా నిలిచి డా. బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు గుర్తింపు తేవాలని ఆశించారు.

ఈ జిల్లా స్థాయి పోటీలలో మూడు జూనియర్ కళాశాలు విజేతలుకు మొదటి స్థానము ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆలమూరు బి. యోగా శ్రీవల్లీ, వి. సంధ్య, బహుమతి 5000/-, రెండో స్థానము, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ముమ్మిడివరమ్ జి. కనకమహాలక్ష్మి, జి. శాంతి, బహుమతి 4000/-, మూడవ స్థానము శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, రాజోలు బి.ఎస్.ఎన్. సౌమ్య, ఎస్. అలేఖ్య బహుమతి 3000/- గెలుపొందారు. వీరిని రాష్ట్ర స్థాయి లో జరిగే క్విజ్ పోటీలకు ఎంపిక చేయడము జరిగినది.



ఈ కార్యక్రమంలో పి. బాలాజీ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, ఏ. బుజ్జి బాబు, జిల్లా సూపర్వైసర్, ఎమ్. వి. రత్నం రాజు, జిల్లా మానిటరింగ్ డేటా ఆఫీసర్, జి. కవిత, కౌన్సిలర్, రామ రాజు, కౌన్సిలర్, ఏరియా ఆసుపత్రి, తమ్మేమేశ్వర రావు, ప్రిన్సిపల్, మిరియం కళాశాల,శ్రీనివాస్ ప్రాజెక్టు మేనేజర్, జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ పాల్గొన్నారు.

## అత్యంత అద్భుతంగా ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతం

**1000 మంది పైగా వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళ భక్తులు**







**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 22:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వెలసియున్న శ్రీ జగన్మోహిని కేశవ %ಡ% గోపాల స్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతము శుక్రవారం విశేషంగా నిర్వహించారు. మహిళా భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో వ్రతపూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణమంతా మహిళా భక్తులతో కిక్కిరిసింది. ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు, ఖండవల్లి సీతారామచార్యులు అత్యంత అద్భుతంగా వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న భక్తులకు

ఆలయ నిర్వాహకులు ఉచితంగా పూజా సామాగ్రి, శ్రీ అమ్మవారి రూపాలు, గాజులు, జాకెట్ ముక్కలు, కంకణాలు అందజేశారు. అనంతరం ప్రసాద వితరణ జరిపి తీర్థప్రసాదములు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి బి. వెంకటరమణమూర్తి



మాట్లాడుతూ, భక్తులు, దాతలు, గ్రామస్థులు కలిసి పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ అధికారులు ఏ. శ్రీనివాస్, దత్తు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

### శరభవరం రైతు సేవా కేంద్రంలో

## యూరియా ఎరువుల పంపిణీ..





**రైతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు...**

**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు22:** దేవీపట్నం మండలంలోని శరభవరం గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియా ఎరువుల బస్తాలను సర్పంచ్ కొమరం లక్ష్మీదేవి, సర్పంచ్ తుర్రం రమాదేవి, ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర, మండల వ్యవసాయ శాఖ అధికారిని సత్యదేవి మరియు కూటమి నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యదేవి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ప్రకృతి వ్యవసాయంపై ఆధారపడి సేంద్రియ ఎరువులు వాడుతూ సంప్రదాయ పంటలు పండించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ సంవత్సరం శరభవరం రైతు సేవా కేంద్రానికి 267 యూరియా ఎరువుల బస్తాలు వచ్చాయని, వీటిని శరభవరం, దేవారం గ్రామపంచాయతీలతోపాటు ముంపు గ్రామాల రైతులకు ఒక్కో రైతుకి ఒక్క బస్తా చొప్పున రూ.267 రూపాయలకు అందజేస్తున్నట్టు వివరించారు. రైతులు తప్పనిసరిగా భూమి 1బి జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నంబర్ సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మెంబర్ జొన్నల నాని, కొమరం శ్రీనివాసు దొర, ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, మాజీ సర్పంచ్ తుర్రం పెంటన్నదొర, మాజీ ఎంపీటీసీ మడకం శ్రీనివాసు దొర, టిడిపి మాజీ మండల ప్రసార కార్యదర్శి జొన్నల శ్రీనివాసు, పెసా ఉపాధ్యక్షులు కొమరం నాగు, కుంజం తాతాజీ, చవలం విద్యాసాగర్,అడబాల వీరభద్రరావు,సోదే పెద్ద, రైతులు మరియు వ్యవసాయ సహాయకురాలు కె.హేమలత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వృధా పట్టదా..?

**ఏలూరు ఆగస్టు 22 పెన్ పవర్:** దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయతీ పరిధిలో మసీదుపాడు, కొత్తపల్లి, వేగవరం కాలనీలో పగలు దీపాలు వెలుగుతున్నాయి విద్యుత్ వృధా అవుతున్నా పంచాయతీ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి బాబును వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.



వేగవారం లో పట్టపగలే వెలుగులు

# శాంతించిన గోదావరి,శబరి







**-ఊపిరి పీల్చుకున్న బాధితులు**

**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 22.**ఎగువన కురిసిన భారీ వర్షాలు తగ్గుముఖం పట్టడం, గోదావరి,శబరి నదులు శాంతించి వరద తగ్గుముఖం పట్టడంతో నిర్వాసిత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. భద్రాచలం వద్ద ఉదయం 5 గం 49.50 వద్ద వరద ప్రవహిస్తుండగా సాయంత్రం 7 గం 43.90 వద్ద వరద ప్రవహిస్తుండడంతో రెండవ ప్రమాద హెచ్చరిక ను అధికారులు తొలగించార.వరద ముంపు వలన మండల కేంద్రంలోని 205,శబరి కొత్తగూడెం గ్రామంలోని 80 కుటుంబాలను రీ హ్యాబిటేషన్ సెంటర్ లకు తరలించామని ఎస్ డి సి వై వెంకటేశ్వరరావు,తాసిల్దార్ కే శ్రీనివాస్ తెలిపారు.రీ హ్యాబిటేషన్స్ సెంటర్లో ఉన్న వారికి కందిపప్పు,నూనె,ఉల్లిపాయలు,దుంపలు,సాల్ట్,పాల ప్యాకెట్ లు స్థానిక సర్పంచ్ హేమంత్ గాంధీ,వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు,గడ్డిపాటి ప్రసాద్, దాసరి నరేంద్ర అందించారు.ఇంకా కొన్ని ఇల్లు వరద ముంపు లోనే ఉన్నాయి.కొండ్రాజుపేట, మురుమూరు,పండ్రాజు పల్లి రహదారులు వరద ముంపులోనే ఉన్నందున రాకపోకలు నిలిచిపోయాయి.

## వినాయక చవితి వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి : రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్





**ఆత్రేయపురం, పెన్ పవర్, ఆగస్టు 22:**రావులపాలెం రూరల్ సీఐ సి.హెచ్. విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. రాము ఆధ్వర్యంలో శుక్రవారం మండలం ర్యాలి గ్రామ పంచాయతీ వద్ద ప్రజలతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ, వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా, సఖ్యతతో నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజలు చట్టాలను గౌరవించి శాంతి భద్రతలకు సహకరించాలి, వేడుకల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.

అలాగే రాబోయే దేవీ నవరాత్రి మహోత్సవాలు కూడా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చక్కగా నిర్వహించుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున డిజే బాక్సులు, హీరో ఫ్లెక్సీలు, ప్రైవేట్ పాటలు, కులాలను రెచ్చగొట్టే విధంగా పాటలు వాడకూడదని, అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇష్టానుసారంగా వ్యవహరించిన వారిపై సీసీ కెమెరాలు పరిశీలించి ఎవరైతే గొడవలు సృష్టిస్తూ అల్లర్లు చేస్తున్నారో, అటువంటి వారిని గుర్తించి ఉన్నత అధికారుల ఆదేశాల తో రౌడీ షీటర్ ఓపెన్ చేసి వారిని జైల్లో వేయడం జరుగుతుందని సీఐ విద్యాసాగర్ హెచ్చరించారు. రాత్రివేళ కమిటీ సభ్యులు జాగ్రత్తలు వహించాలని, వినాయకుని నిమగ్నం చేసేముందు సంబంధిత రూట్ మ్యాపును పోలీసు వారికి ముందే తెలియచేయాలన్నారు. పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీసులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కవిరత్న పాలమూరి కి సత్కారం



**అంబాజీపేట, పెన్ పవర్, ఆగస్టు 22:** అంబాజీపేట లో మెగాస్టార్ డా.చిరంజీవి 70 వ.జన్మదినోత్సవ సంబరాల్లో భాగంగా స్థానిక ప్రముఖ సామాజిక సహజకవి, కవిరత్న వెంకట్ పొలమూరి ని మెగాస్టార్ అభిమానునులు ఘనంగా సత్కరించారు. వెంకట్ పొలమూరి పుర ప్రముఖులకు, మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు అందరికీ పేరు పేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొర్లపాటి వెంకటేశ్వరరావు ( ఢిల్లీ), శిరిగినీడి వెంకటేశ్వరరావు , కొర్లపాటి గోపి ,నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు,అరిగెల సూరిబాబు, దొమ్మేటీ వెంకటేశ్వరరావు, దొమ్మేటి సాయికృష్ణ ,రవణం రాము, ఉందుర్తి నాగబాబు , ముత్తాబత్తుల ప్రశాంత్ .గోసంగి సత్యనారాయణ,సుంకర బాలాజీ, మైపాల తాతాజీ, మేడిది జానకీ ప్రసాద్,పత్తి దత్తుడు, సుంకర పేరయ్య నాయుడు, సూదాబత్తుల రాము, కొప్పినీడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 22:** ప్రముఖ సినీ నటుడు , పద్మభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవ వేడుకలు జీలుగుమిల్లిలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జి ఎస్ ఎం గార్డెన్స్‌లో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ రంగంలోనే కాక సమాజ సేవలో కూడా చిరంజీవి ఒక ఆదర్శం అని అన్నారు .ఆయన స్థాపించిన చిరంజీవి బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి సేవా సంస్థలు వేలాది ప్రాణాలను కాపాడాయని రవికుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలోజీలుగుమిల్లి మండల జనసేన అధ్యక్షుడు పసుపులేటి రాము, టౌన్ ప్రెసిడెంట్ కోల మధు, వీరంకి వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, నరేంద్ర, శేఖర్, జగదాంబ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ దేవుడు శ్రీనివాస్, నేదునూరి లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళ తీరు ప్రజాస్వామ్య విరుద్ధం.

# మండల పరిషత్ విప్ మధు



మండలపరిషద్ విప్,అచ్యుతాపురం ఎంపీటీసీ పలివెల మధు

**కపిలేశ్వరపురం, పెన్ పవర్ ఆగస్టు 22 .** . గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్రం ప్రభుత్వం పంపిన నిధులకు ఆయా పంచాయతీలు పలు తీర్మానాలు పంపితే వాటిని ఆపమని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అనడం ప్రజాస్వామ్య విరుద్ధం అని మండల పరిషత్ విప్,అచ్యుతాపురం ఎంపీటీసీ పలివెల మధు పేర్కొన్నారు. మనం ప్రజాస్వామ్యంలో 79వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకున్న ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూన్న మనం మన కపిలేశ్వరపురం మండల పరిషత్తు కు సంబంధించి రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో భాగం గా

గ్రామాల అభివృద్ధికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానాలు తీసుకుంటే

ఇవ్వొద్దని నేనే చెప్పానని ఈ నెల 20 న జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో స్థానిక శాసనసభ్యులు జోగేశ్వరావు చెప్పడం ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కించపరచడమే అని మధు విమర్శించారు.అలాగే ఎమ్మెల్సీ గానూ,రాష్ట్ర సబార్డినేట్ కమిటీ చైర్మన్ గా ఉన్న తోట త్రిమూర్తులు ప్రోటోకాల్ లేదని కూటమి నాయకులు సర్వసభ్య సమావేశంలో చెప్పడం అంటే ఎమ్మెల్యే వేగుళ్ళ విజ్ఞత ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు.ఎందుచేతనంటే ప్రోటోకాల్ లేకుండా కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయిన తర్వాత రాష్ట్ర సభార్డినేటి కమిటీ చైర్మన్గా తోట త్రిమూర్తులు ఎలా నియమించారు ప్రోటోకాల్ లేకుండా నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్నటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శిలాఫలకాల మీద ఆయన పేరు ఎందుకు ముద్రిస్తున్నారు అని మధు ప్రశ్నించారు.ఎమ్మెల్సీ తోట ను సమావేశాలకి ఎలా పిలుస్తున్నారని కనీస పరిజ్ఞానం

లేకుండా కూటమి నాయకులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారే తప్ప మరొకటి కాదన్నారు.ఎన్నికలలకు ముందు జగన్మోహన్ రెడ్డి పెట్టిన సంక్షేమ పథకాలు ఆపం వాటితో పాటు సూపర్ సిక్స్ అనే పథకాలు ఇస్తాం అని ఊరు వాడ మీటింగ్ లు పెట్టిన ప్రతిచోట హామీలు ఇచ్చారు అధికారంలోకి వచ్చారు ఇచ్చిన హామీలను అర కొరగా ప్రజలకు ఇస్తూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేసాం అంటున్నారు తప్పా అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చినట్లు పూర్తిస్థాయిలో ఈ కూటమి ప్రభుత్వం ఇవ్వలేకపోతుందని విమర్శించారు.కూటమి నాయకులకు మోసం చేయడం, అబద్దాలు చెప్పడం,

దోచుకోవడం ఇదే కూటమి ప్రభుత్వానికి నాయకులకు తెలిసిన విద్య అన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాసిన భారత రాజ్యాంగానికి గౌరవం ఇచ్చినట్లయితే

ప్రజాస్వామ్యబద్ధంగా మండల పరిషత్ తీర్మానం చేసిన పనులకు వర్క్ఆర్డర్లు ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేస్తూన్నట్లు విప్ పలివెల మధు డిమాండ్ చేశారు.

# అసత్య ప్రసారాలు మానండి



- **వైసిపి నాయకులపై మండిపడ్డ**
- **మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్**

**అంబాజీపేట, పెన్ పవర్, ఆగష్టు22,**గత కొన్ని రోజులుగా పి .గన్నవరం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ పి. గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, వైసిపి నాయకులు "పెన్షన్లు తొలగిస్తున్నారు" అంటూ తప్పుడు ప్రసారం చేస్తున్నారని,వారు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని అంబాజీపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్ హితవు పలికారు. వాస్తవానికి గత ప్రభుత్వంలో డబ్బులతో మేనేజ్ చేసి తప్పుడు సదరం సర్టిఫికెట్లు ఇప్పించి పెన్షన్లు అనర్హులకు ఇచ్చారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అటువంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా సదరం క్యాంప్ ఏర్పాటుచేసి అర్హులకు పెన్షన్లు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు. గత ప్రభుత్వంలో 40% కంటే తక్కువ ఉన్న వాళ్ళ కార్యకర్తలకు ఇబ్బడి,ముబ్బడిగా పెన్షన్లు మంజూరు చేసి ప్రజాధనాన్ని దుబారా చేశారని ప్రస్తుతం ఎటువంటి అవినీతికి తావులేకుండా నిజమైన అర్హులకు పెన్షన్లు అందిస్తున్నామని, వైసిపి నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. అబద్ధాల పునాదుల మీద ఏర్పడిన వైసీపీ పార్టీ ప్రజలను అబద్దాలతో ఎల్లకాలం మోసం చేయలేదని, ఇదే పందాలో అబద్ధాలు అసత్యాలు ప్రచారం చేస్తే భవిష్యత్తులో ఆపార్టీ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు.అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడికి అన్యాయం జరక్కుండా అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.గత ప్రభుత్వంలో పెండింగ్ పెట్టిన విడో పెన్షన్ లు కూడా ఈ ప్రభుత్వంలో ఇవ్వడం జరిగిందన్నారు.ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలుచేసుకుంటూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని,ఎవరెన్ని విమర్శలు చేసినా కూటమి ప్రభుత్వ వేగాన్ని అడ్డుకోలేరని,ఇకనైనా కల్లిబొల్లి కబుర్లు కట్టిపెట్టి ప్రజలు ఎందుకు ఛీ కొట్టారో ఆత్మావలోకనం చేసుకుని పశ్చాత్తాపం చెందాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వర రావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్యామ్ సుందర్,మధుర రమేష్,పాము శ్రీనుబాబు పాల్గొన్నారు.

## శంఖవరం మండలంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు





**శంఖవరం,పెన్ పవర్, ఆగస్టు 22:**శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి దివ్య సన్నిధిలో శ్రావణ మాసం నాల్గవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. అన్నవరం సరిహద్దు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా భక్తులు కుటుంబ సుఖశాంతులు, సిరిసంపదలు కై దేవీ వరలక్ష్మి దేవిని ఆరాధించారు. అనంతరం పాల్గొన్న భక్తులందరూ వీర వేంకట సత్యనారాయణ స్వామి దివ్య ఆశీస్సులు పొందారు.

## సేవా రత్న అవార్డు గ్రహీత నాగేంద్ర చౌదరికి ఘన సన్మానం



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 22:** జగ్గంపేట మండలం జె. కొత్తూరు గ్రామ శివారు వెలసినటువంటి శ్రీ కనక దుర్గమ్మ ఆలయం వద్ద శుక్రవారం సేవారత్న అవార్డు గ్రహీత భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు, సామాజిక సేవకులు పాలచర్ల నాగేంద్ర చౌదరిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ కొత్తూరు కనకదుర్గ అమ్మవారు మహిమ గల అమ్మవారని కోరిన కోరికలు సిద్ధిస్తాయని ప్రతి శుక్రవారం ఈ ఆలయం వద్ద అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సర్వేలు త్వరిగతిన పూర్తి చేయాలి అధికారులను ఆదేశించిన డి.ఎల్.డి.ఓ



**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 22:**సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పి. వీణ దేవి డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఇన్చార్జి జీఎస్ బ్ల్యూఎస్ అధికారి తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వారు పంచాయతీ కార్యదర్శులకు వీఆర్వోలకు డిజిటల్ అసిస్టెంట్లకు వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సర్వే అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్వామిత్వ హౌసింగ్ ఎస్ ఏ ఎస్ ఏ మండలంలోని జరుగు అన్ని సర్వేలపై సమీక్షించారు.

మండల అధికారులకు సర్వేలు తరగతుల పూర్తి చేయాలని తెలిపారు

ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి ఏ విధంగా ప్రజలకు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సర్వేను త్వరగా పూర్తి చేయాలని, పూర్తి చేయని సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం భారతి, మండల తాసిల్దార్ అంకం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు,

## ఎస్ ఎస్ ట్యాంకుల వద్ద పరిశుభ్రత కానరాదు..క్లోరినేషన్ ఊసెలేదు.

**ఏలూరు ఆగస్టు 22 పెన్ పవర్:** దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలోని ఎస్ ఎస్ ట్యాంకుల ద్వారా పంచాయతీ పరిధిలో వేగవరం,కొత్తపల్లి, ప్రాంత వాసులకు తాగునీటిని సరఫరా చేస్తారు. ఈ ట్యాంకుల వద్ద పైపులైన్లు చాలా చోట్ల మురుగులో కలిసిపోయాయి. ట్యాంకులు కూడా సంవత్సర కాలంగా శుభ్రం చేయడం లేదు. నిబంధనల ప్రకారం 15 రోజులకు ఒకసారి ఈ ట్యాంకులను పరిశుభ్రపరచాల్సి ఉంది. ట్యాంకులను పరిశుభ్రపరిచిన తేదీ, తదుపరి శుభ్రపరిచే చేతిని ట్యాంకుల వద్ద బోర్డులపై నమోదు చేయాల్సి ఉంది. ట్యాంక్ వాచరులు, బోర్ ఆపరేటర్లు ఈ పంచాయతీ పరిధిలో పాటించడం లేదు. పలుమార్లు ఫిర్యాదుల్ని చేసిన పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో ప్రజలు పి జి ఆర్ ఎస్ ను ఆశ్రయిస్తున్నారు గోపన్నపాలెం గ్రామంలో 500 కు పైగా కుటుంబాలు ఉన్నాయి. మూడు వేలకు పైగా జనాభా ఉంది. మండలంలోని 50 శాతానికి పైగా కుళాయిలకు కలుషిత నీరు సరఫరా అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## మెగాస్టార్ పద్మ విభూషణ్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు







**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 22 :**శుక్రవారం ఘనంగా జరిగాయి. అఖిలభారత చిరంజీవి యువత మండపేట అధ్యక్షులు కొంతం ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపేట ఆదర్శ హెల్పింగ్ హాండ్స్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం శెట్టి రవి మాట్లాడుతూ మెగాస్టార్ సినీ రంగానికి పెద్దగా ఉంటూనే తన అభిమానాలను తమ్ముళ్లుగా చూసుకునే ఆయన తీరు ఆదర్శనీయం అన్నారు. ఆయన అభిమానులుగా పుట్టడం తమ అదృష్టంగా భావించారు. ఈ కార్యక్రమంలో మోరమ్ బాలాజీ , గోపికృష్ణ సాయి, బండారు సతీష్, మోటుపల్లి వీరబాబు, వైజయంతి రాజు, నిమ్మ రమేష్, చోడిశెట్టి దుర్గాప్రసాద్, మామిడాల మనో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోరికలు తీర్చే తల్లి, అమ్మలు గన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ





**మండపేట పెన్ పవర్ ఆగస్టు 22:**మండపేట ఏడిద రోడ్లో కొలువైవున్న పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద శ్రావణ మాసం 5వ శుక్రవారం పర్వదినం పురస్కరించుకుని అమ్మవారికి నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి అమ్మవారికి మహిళలు చీర,గాజులు పసుపు, కుంకుమ పువ్వులు సమర్పించి పూజలు చేశారు.శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు బూరెలు, గారెలు, పులిహోర , పాయసం,స్వీట్లు అప్పచ్చులు వంటి రకరకాల వంటలతో సారి పెట్టారు. ఈ సందర్భంగా ఎవరికి తోచిన విధంగా వారు స్వీట్లు తీసుకువచ్చి అమ్మవారి ఆలయంలో సమర్పించారు పూజల అనంతరం ఈ స్వీట్లు అమ్మవారి ప్రసాదంగా భక్తులకు అందించనున్నట్లు ఆలయ చైర్మన్ వాలిన వీరబాబు తెలిపారు.కొందురు భక్తులు పెద్దమ్మ తల్లి ఆలయ సన్నిధిలో నేలపై రూపాయి కాయిన్ నిలబడితే తాము కోరుకున్న కోరికలు తీరతాయని భక్తుల నమ్మకం.. ఈ నేపథ్యంలో కొందరు భక్తులు కాయిన్ నిలబెట్టి పరీక్షించుకున్నారు.అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ముడుపులు కట్టి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో మండపేట కు చెందిన "రెడ్డి పద్మ భజన బృందం" "అవధూత భజన బృందం" సభ్యులు పెద్దమ్మ తల్లి భక్తి గీతాలు ఆలపించారు.మండపేట మండలం అర్తమూరు గ్రామానికి చెందిన" కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి (చిన్నఅబ్బు)" గతంలో అమ్మవారిని తాను కోరుకున్న కోరిక తీరడంతో ఆలయం వద్ద భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద చైర్మన్ వాలిన వీరబాబు బూరెలు ఎగురవేశారు. బూరెలు ప్రసాదం తీసుకునేందుకు మహిళలు ఎగబడ్డారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండిపూడి చంద్రశేఖర్, కేతిన శ్రీనివాస్,అద్దాల సత్తిబాబు, శివరామ్ ఆలయ వాలంటీర్లు భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్టు 22 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వరలక్ష్మీదేవి నామస్మరణతో మార్మోగింది. శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా దేవస్థానంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక వేదికపై వరలక్ష్మీ దేవిని కొలువుదీర్చి అర్చకుల ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం మహిళలతో అమ్మవారి అష్టోత్తర శతనామ పూజలు ఆచరింపజేశారు. అనంతరం పండితులు వరలక్ష్మిదేవి వ్రత కథను చదివి వినిపించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్న ఈ వ్రతంలో అమ్మవారి రూపు, పూజా సామగ్రిని అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 22 :** జగ్గంపేటలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్గంపేట టౌన్ లో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ జన సైనికులతో కలిసి ప్రభుత్వ హాస్పిటల్ లో గల రోగులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ తెలుగు యువతను సేవాభావం వైపు నడిపి, సేవా కార్యక్రమాల ద్వారా అనేక మంది ప్రజలకు రక్తదానం, నేత్రదానం చేసినటువంటి సేవా ప్రదాత, చిత్ర రంగంలో తన పేరును చెరగని అక్షరాలతో లిఖించిన నట శిఖరం మెగాస్టార్ చిరంజీవి అన్నారు. వారి జన్మదినం సందర్భంగా వారి అభిమానులుగా మేము కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణ శేఖర్, రామవరం ఎంపీటీసీ దొడ్డ శ్రీను, మరిసే రామకృష్ణ, మాదారపు వీరబాబు,గోకేడ ప్రసాద్, పాఠంశెట్టి రమేష్, గంధం శ్రీను, అంకం ఓం కృష్ణ, గండికోట శ్రీను, మల్ల వీరదుర్గ, తుమ్మల మనోజ్, కిలాని శివాజీ, అడబాల వీరబాబు, చిరుత తాతజీ, రేవూరి శ్రీను, గంధం వంశీ సూరబతుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సుడిగాలి పర్యటన ఎమ్మెల్యే మిరియాలు.శిరీష దేవి ...





**అడ్డతీగల, పెన్ పవర్, ఆగస్టు 22:**నాడు-నేడు పనుల్లో నాణ్యతా లోపాలు చోటుచేసుకోవడం పట్ల, రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్ మిరియాల. శిరీషదేవి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే అడ్డతీగల మండలంలో ఆకస్మిక పర్యటించారు. పలు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించారు.

గతంలో చేపట్టిన నాడు-నేడు నిర్మాణాలపై ఆరా తీశారు ఎమ్మెల్యే, అనేక చోట్ల కేటాయించిన నిధులు, చేసిన పనుల మధ్య స్పష్టమైన పొంతన లేదని వ్యాఖ్యానించారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, ఉపాధ్యాయుల నుండి సరైన సమాచారం రాకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని బాధ్యత లేకుండా ఖర్చు చేయడం, దారుణమని పేర్కొన్నారు. మండలంలో పాఠశాలలోఉపాధ్యాయుల కొరత, వసతి గదుల లేమి, త్రాగునీటి సమస్యలను విద్యార్థులు వివరించగా, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

అడ్డతీగల బాలికల పాఠశాల, రాయపల్లి ఆశ్రమ బాలుర పాఠశాల, రాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ఉపాధ్యాయులకు కృషి చేయాలని సూచనలు చేశారు. వేటమామిడి సచివాలయంలో సిబ్బందిని ప్రజలతో మమేకంగా వ్యవహరించాలని, విధులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగులను సహించబోనని హెచ్చరించారు.విద్యార్థులతో కూర్చొని పాఠాలపై ప్రశ్నలు వేశారు ఎమ్మెల్యే, పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా,నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం అందించని కాస్మోటిక్ సరఫరాలను కూడా కొత్త కూటమి ప్రభుత్వం అందిస్తుందని భరోసా ఇచ్చారు.ప్రజా ధనాన్ని సక్రమంగా వినియోగించడం, విద్యా ప్రమాణాలను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని శిరీషదేవి స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తేనే ,గ్రామీణ విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు ఉంటుందని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు విండెల.సుబ్బారావు, పల్లాల మంగిరెడ్డి, జె. సత్తిబాబు, ఎస్ఎంసి చైర్మన్ అత్తం. త్రిమూర్తులు, అడ్డతీగల బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడ. శాంతిమతి, యాట్ల వెంకటేశ్వర్లు, మల్లమ్మ దేవి, ఉపాధ్యాయులు కె. మంగయమ్మ, కె. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆర్డీవో మాధవి పర్యటన

**అల్లవరం,పెన్ పవర్, ఆగష్టు 22:**వరద ప్రభావం తగ్గే వరకూ అప్రమత్తంగా ఉండాలని డిఆర్ఓ కొత్త మాధవి అధికారులను ఆదేశించారు శుక్రవారం స్థానిక మండల పరిధిలోని పల్లిపాలెం బోడసకుర్రు గ్రామాలలోనీ వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి వరద ఎక్కువైతే సహాయక చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధం కావాలన్నారు.వరద తాజా పరిస్థితిపై స్థానిక అధికారులతో సమీక్షించా రు.గోదావరి వరద ప్రభావం తగ్గే వరకు అధికారులు అంతా అప్రమత్తంగా వ్యవహరించాల ని ఆదేశించారు. వరద తాజా పరిస్థితి,పై రెవిన్యూ విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, ఫిషరీస్, ఐసిడియస్, తదితర శాఖల అధికారులతో చర్చించారు 8, 9 నెలల గర్భిణీ స్త్రీలను సమీప పిహెచ్సీ, సిహెచ్సి లకు తరలిం చాలని, ఒక్క గర్భిణీ కూడా ఇంటి వద్ద ఉండకుండా మరొక సారి పరిశీలన చేసుకోవాల న్నారు. నివాస ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భరోసాను ఇచ్చారు విద్యుత్తు సరఫరా నిత్యవ సరాలు సహాయక భద్రత చర్యల కొరకు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలలోని లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు గ్రామాలలో సీజనల్ వ్యాధుల నియంత్రణ ఫీవర్ సర్వే ముమ్మరంగా సాగుతుందన్నారు.నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయరాదన్నారు సూచించారు. ముంపు బారినపడిన కాజు వేలు కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని సూ చించారు. ముంపు ప్రాంత వాసులకు రక్షిత మంచి నీటి సరఫరాలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇప్ప టికే మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను ఆయా నివాస ప్రాంతాల రేషన్ దుకా ణాలలో సిద్ధంగా ఉంచామ న్నారు. పల్లి పాలెంలో రేషన్ డిపోను సందర్శించి నిల్వలను పరిశీలించారు. వరద హెచ్చరికలకు అనుగుణంగా వరద పరిస్థితి పై స్థానిక బృందాలు సహాయక చ ర్యలు చేపడతాయన్నారు.ప్రజలు ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా, స్థానిక అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందించడం జరుగు తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరసింహారావు, అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ సి హెచ్ వి భరత లక్ష్మి, వైద్యులు డాక్టర్ స్పందన స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# తాడేపల్లిగూడెం ఉప విద్యాశాఖాధికారిగా రామాంజనేయులు బాధ్యతలు స్వీకరణ



**తాడేపల్లిగూడెం పెన్ పవర్, ఆగస్టు 22 :**తాడేపల్లిగూడెం జిల్లా ఉప విద్యాశాఖాధికారిగా కె.వి.ఎస్.ఆర్. రామాంజనేయులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నిడదవోలు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, అనంతరం నిడదవోలు మండల విద్యాశాఖాధికారిగా సేవలందించారు. తాజాగా జిల్లా ఉప విద్యాశాఖాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు ఆయనకు అప్పగించారు.
ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం ఏంఈవోలు హనుమ, జ్యోతి తో పాటు పలు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులను కలసి అభినందనలు తెలిపారు.ద

# భయపెడుతున్న ఏటిగట్టు రోడ్డు..
# కలవర పడుతున్న ప్రజలు






**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 22:** సీతానగరం మండలంలోని ఏటిగట్టు రహదారి రోడ్లు అధ్వానంగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రోడ్లపై గుంతలతో నానా అవస్థలు పడుతున్నారు. శుక్రవారం నాడు పురుషోత్తపట్నం గ్రామస్తులు మెగా కంపెనీకి చెందిన పలు వాహనాలను నిలుపుదల చేసి రహదారి మార్గం పూర్తిగా దెబ్బతిన అధ్వానంగా తయారయిందని గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు పురుషోత్తపట్నం నుండి సీతానగరం వెళ్ళాలంటే ఈ రోడ్డు మార్గాన్ని ప్రయాణించాలని వందల వాహనాల వెళుతూ ఈ రోడ్డు గోతులుపడి అధ్వానంగా ఉంది ఎన్నో సంవత్సరాలుగా ఈ రోడ్డు ఇలా ఉన్న కూడా పట్టించుకునే నాధుడే కరువయ్యారని గత కొన్ని నెలలుగా ఈ రోడ్డు ఇలానే ఉందని ప్రభుత్వం మారినా ఫలితం మాత్రం శూన్యమేనని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్రాంతి పండగ నాటికి రోడ్ల నిర్మాణం చేపట్టాలని మరమ్మత్తులు చేయాలని ఆదేశించాల్సినా ఈ రోడ్డు దిశ మారలేదని అంటున్నారు శంకుస్థాపన పరిమితమైన ఈ రోడ్డు అధికారులు చొరవ తీసుకొని త్వరితగతిన తిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు వాహనాలను అడ్డుకున్నారు.

# ప్రజలు శాంతియుత జీవనాన్ని అలవరచుకోవాలి - ఎస్సై మనోహర్






**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్ట్ 22 :**ప్రజలు శాంతియుత జీవితాన్ని అవలంబిస్తూ తద్వారా ఆరోగ్యంగా ఉండాలని గోపాలపురం ఎస్సై మనోహర్ అన్నారు.మండల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో చేపట్టిన శాంతియుత ర్యాలీని ఎస్సై శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషులు క్షమ,ఓర్పు,దయ వంటి గుణాలను కలిగి ఉండాలన్నారు.ఘర్షణలు,యుద్ధం వంటివి ప్రేరేపించకూడదన్నారు.కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు.కార్యక్రమంలో మండల మానవత అధ్యక్షులు రాపాక ఫణి కిషోర్, చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు, కోశాధికారి గెడా జోగేంద్ర ప్రసాద్, సభ్యులు గద్దె హరిబాబు, కుక్కల కీర్తి కుమార్, కే నాగరాజు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక వెలుగు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

# సాంకేతిక నైపుణ్యాలతోనే యువత సాధికారిత : ఏపీ నిట్ డీన్ వీరేశ్ కుమార్








**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, ఆగస్టు 22:**యువత సాధికారతకు సాంకేతిక నైపుణ్యాలే కీలకమని ఏపీ నిట్ డీన్ (స్టూడెంట్స్ కెరీర్, అలుమ్ని అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్) డాక్టర్ జీవి వీరేశ్ కుమార్ స్పష్టం చేశారు. ఫోర్జ్ అలుమినస్ ఆధ్వర్యంలో, ఏపీ నిట్ – శశి ఇంజినీరింగ్ కళాశాల భాగస్వామ్యంతో మూడు రోజుల పాటు జరుగనున్న ఫోర్జ్ ఇన్స్పైర్– కెరీర్ అండ్ కార్పొరేట్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిట్ క్యాంపస్‌లో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా డీన్ వీరేశ్ కుమార్ మాట్లాడుతూ :
“పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే విద్యార్థులు ఆధునిక సాంకేతిక రంగంలో సృజనాత్మక ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వాలి” అని పిలుపునిచ్చారు.
మెర్సిడెస్ బెంజ్ సీనియర్ ఇంజినీర్ అయ్యర్ భట్టాచార్య మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర కీలకమని వివరించారు.
టి–హబ్ డైరెక్టర్ అవినాష్ కేదార్ మాట్లాడుతూ స్టార్టప్ పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకునే స్థాయికి విద్యార్థులు ఎదగాలని సూచించారు.
ఫ్యూజీ టెక్ ఉపాధ్యక్షుడు చాణిక్య వేలాది మాట్లాడుతూ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనుకునే విద్యార్థులకు ఈ ఫెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.
కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా వ్యవహరించిన నిట్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ అసోసియేట్ డీన్ డాక్టర్ పి. శంకర్ మాట్లాడుతూ ఈ ఫెస్ట్‌కు తెలుగు రాష్ట్రాల ఇంజినీరింగ్ కళాశాలల నుంచి అనూహ్యమైన స్పందన రావడం విశేషమని తెలిపారు.
ఫోర్జ్ అలుమినస్ ప్రతినిధి రేణికుంట్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ:
ప్రైవేటు రంగ ఉద్యోగ అవకాశాలు, కృత్రిమ మేధ, కోడింగ్ సవాళ్లు, సాఫ్ట్‌వేర్ అండ్ హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ అంశాలపై ప్రత్యేక సెషన్లు ఏర్పాటు చేశామని వివరించారు.
మొదటి రోజు హ్యాకథాన్ నిర్వహించగా, రెండో రోజు (శనివారం) ప్రాజెక్ట్ ఎక్స్‌పో జరగనుంది. అమెజాన్, డెలాయిట్, మెర్సిడెస్ బెంజ్, ఫ్యూజీ టెక్, గూగుల్ డెవలపర్స్ సహా 23 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి వెయ్యి మందికి పైగా విద్యార్థులు ఈ ఫెస్ట్‌లో భాగమయ్యారు.

# కోటిపల్లి,కోట లోతట్టు ప్రాంతాలను సందర్శించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం.

## ఏటిగట్లు పటిష్టతకు కూటమి ప్రభుత్వం చర్యలు.





**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 22:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం కె గంగవరం మండలం కోటిపల్లి,కోట, సుందరపల్లి, కూళ్ల గ్రామాల ఏటిగట్టు ప్రాంతాలను కూటమి పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం సందర్శించారు.ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు అత్యధిక వర్షపాతం నమోదవ్వటంతో ధవలేశ్వరం బ్యారేజ్ నుంచి జలాశయాలు విడుదల చేసిన నేపథ్యంలో గోదావరి తీర ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.అధికారులు ఇప్పటికే రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తుందన్నారు.బలహీనంగా ఉన్న ఏటిగట్లను పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటూనే, ముందస్తుగా ఇసుక బస్తాలుతో బలపరిచారు. నదీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఏదైనా సమస్య వస్తే రెవిన్యూ అధికారులు కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మంత్రి సుభాష్ అమరావతిలో వివిధ కార్యక్రమాల్లో బిజీగా ఉండగా వారి ఆదేశాల మేరకు కూటమి పార్టీ నాయకులు సత్యం కోటిపల్లి, కోట, సుందరపల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. వరద ముంపు అధికంగా ఉన్న గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విషయమై ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. వరద ప్రభావం తగ్గేవరకు అధికారులు కూడా చాలా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై జానీ భాష, కూటమి పార్టీ నాయకులు పప్పుల మసేను వెంకన్న (రేపు శ్రీను), సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు, వెంటూరి వీరరాఘవ చౌదరి, జనసేన మండల అధ్యక్షులు చిర్ర రాజు కుమార్,ఎర్రపోతవరం నిడదవోలు సుబ్రహ్మణ్యం,సలాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు నేడు పనులలో నాణ్యత కు తిలోదకాలు





**ఎమ్మెల్యే శిరీష దేవి ఆరోపణ**

**వై రామవరం, పెన్ పవర్,ఆగస్టు 22:** గత ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభించిన నాడు నేడు పనులలో నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చారని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం.శిరీష దేవి ఆరోపించారు.
శుక్రవారం మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. నాడు నేడు నిర్మాణపు పనులలో అవకతవకలు జరిగాయని ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆమె తెలిపారు. చాలాచోట్ల నిధులు ఖర్చులకు నిర్మాణాలకు పొంతనలేదని ఆరోపించారు. నాడు నేడు పనులకు సంబంధించిన రికార్డులు అప్పగించడంలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాల ప్రజాధనం దుర్వినియోగం అయిందని అన్నారు. వై రామవరం మండలం దాలిపాడు ఆశ్రమ పాఠశాలలో నాడు నేడు పనిలో అసంపూర్తిగా ఉన్న భవననిర్మాణం పై సంబంధిత యాజమాన్యం గతంలో పనిచేసిన వారికి తెలుస్తుందని తెలుపగా అసహనం వ్యక్తం చేశారు. దాలిపాడు తదితర పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని వసతి గదులు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని తాగునీరు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఏకలవ్య పాఠశాల, గురుకుల కళాశాల, పనసలపాలెం ఆశ్రమ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, దాలిపాడు ఆశ్రమోన్నత బాలికల పాఠశాల ను ఆమె సందర్శించారు. ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కూలి పనులు లేక అర్థాలతో

**-ఎస్సీ కాలనీ ప్రజలు ఎస్డి సి కి వినతి పత్రం**

**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 22.**విస్తారంగా వర్షాలు కురవడం,గోదావరి,శబరి నదులు ఉగ్రరూపం దాల్చి వరదలు రావడంతో 10 రోజుల నుండి కూలి పనులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని ఎస్సీ కాలనీ ప్రజలు అన్నారు.ఈ సందర్భంగా టేకులబోరు ఎస్సీ కాలనీ ప్రజలు,గ్రామ పెద్ద మోతుకూరి వెంకన్న ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం నందు నిత్యవసర వస్తువులు అందించాలని ఎస్డి సి వెంకన్న, తాసిల్దార్ కే శ్రీనివాస్ కి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎడ్ల రాంబాబు మాట్లాడుతూ ఒకవైపు వర్షాలు,ఇంకోవైపు వరదలు కారణంగా కూలి పనులు లేక అర్ధాకలితో అలమటిస్తున్నామని ఆవేదన చెందారు.మాకు తక్షణం బియ్యం,కూరగాయలు, నిత్యవసర వస్తువులను అందించాలని అధికారులను కోరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కట్టం సునీత, పునుగుపాటి సీత,పసుపులేటి శ్రీను,పదముత్యం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల ఎదుట లొంగిపోయిన మహిళ మావోయిస్టు





- మావోయిస్టు వివరాలను వెల్లడిస్తున్న ఓ ఎస్ డి జగదీశ్ అలహళ్లి.
- సత్ఫలితాలను ఇస్తున్న "పరివర్తన కార్యక్రమం"
- మావోయిస్టు సిద్ధాంతాలకు విసిగిపోయి లొంగిపోతున్న మావోయిస్టులు
- మావోయిస్టులారా జనజీవన స్రవంతిలో కలవండి అని పోలీసుల పిలుపు...

**ఎటపాక, పెన్ పవర్,ఆగస్టు 22:**అల్లూరి జిల్లా ఎటపాక మండల పోలీస్ స్టేషన్లో మావోయిస్టు పార్టీ సభ్యురాలు మడకం.ఇడిమే, రంపచోడవరం అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ (ఓఎస్డి) జగదీశ్ పడహల్లి ఐపీఎస్ ఎదుట శుక్రవారం లొంగిపోయింది, ఎటపాక మండల పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు... మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసుగుపోయి జనజీవన స్రవంతిలో కలిసిన పార్టీ సభ్యురాలు మడకం.ఇడిమే వయస్సు 21 సంవత్సరాలు చత్తీస్గడ్ రాష్ట్రం, సుకుమా జిల్లా, గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొరమాంగు గ్రామ కాపురస్తురాలు, తనకి 19 సంవత్సరాల వయస్సులో మావోయిస్టు పార్టీ సభ్యులు గూడాలలో ప్రసంగాలు చేస్తున్న క్రమంలో ఆ ప్రసంగాలకు ఆకర్షితురాలైన ఆమె 2023 జూలై నెలలో దళ సభ్యురాలుగా మావోయిస్టు పార్టీలో చేరిందని, అదే సంవత్సరం చివరి వారంలో కృష్ణారామ్ ఏరియా కమిటీకి బదిలీ చేయబడిందని, 2023 సెప్టెంబర్ నెలలో పదోన్నతి పొంది కిష్టారం ఏసీలో పని చేసిందని అదే సమయంలో ఆమెకు ఆరు రౌండ్లతో కూడిన 12 బోర్ గన్ కేటాయించబడిందని , అప్పటినుంచి అదే ఏరియాలో కొనసాగుతుందని తెలిపారు, ఆమె 2024 జూలై దూలోడు ఈ ఓ ఎఫ్ భద్రత దళాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో పాల్గొని ఆ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు, మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోవడానికి గల కారణాలను కూడా వివరించారు, మావోయిస్టు పార్టీ యొక్క సిద్ధాంతాలకు విసుగుపోయి, పార్టీలో పనిచేసేటప్పుడు మావోయిస్టు పార్టీకి చెందిన ఆదివాసీల నాయకుల నుండి వివక్షత ఎదురుకోవడం, అదేవిధంగా మావోయిస్టు పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గిపోవడం పార్టీ భావజాలం మీద భ్రమలు తొలగిపోవడం తో మావోయిస్టు పార్టీలో సభ్యులు స్వచ్ఛందంగా జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని, అదేవిధంగా మావోయిస్టు పార్టీకి పట్టు ఉన్న ప్రదేశాలలో పోలీస్ గెస్ట్ పెరగటం కొత్త పోలీస్ స్టేషన్ క్యాంపులు పెట్టడం వల్ల స్వేచ్ఛగా తిరగలేక ప్రాణభయంతో మావోయిస్టు పార్టీని వీడుతున్నారని, మావోయిస్టు అగ్రనేతల బట్టలు ఉతకడం మావోయిస్టు టాప్ క్యాడర్ ఉన్న వ్యక్తుల యొక్క వ్యక్తిగత పనులు చేయించుకోవడంపై విరక్తి చెందిన పార్టీ సభ్యులు జనజీవన స్రవంతిలోకి వెళుతున్నారని, గుత్తి కొయ్య యువకుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని మావోయిస్టు పార్టీ నాయకులు వారిని పార్టీలో చేర్పించుకుంటున్నారని, వీటన్నింటినీ తెలుసుకున్న మావోయిస్టు పార్టీ సభ్యులు వారి వారి ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలుసుకొని మావోయిస్టు పార్టీ వీడి సాధారణ జీవితాన్ని గడపడానికి నిర్ణయించుకున్నారని తెలిపారు, లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం తరఫునుంచి పునరావాసం సరెండర్ రివార్డ్ అమౌంట్ తో పాటు భూమి ఉద్యోగం వ్యాపారాలకు సంబంధించిన సహాయ సహకారాలు ప్రభుత్వమే అందజేస్తుందని తెలిపారు, అల్లూరి జిల్లాలో పరివర్తన కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తుందని అదేవిధంగా పోలీసులతో గిరిజన ప్రజలకు మధ్య ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారని ఈ కార్యక్రమాల ద్వారా ఎంతోమంది గిరిజన యువతి యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయని తెలిపారు, మావోయిస్టులారా ఇకనైనా తెలుసుకొని జనజీవన స్రవంతిలో కలిసిపోండి అని ఓఎస్డి పిలుపునిచ్చారు, లొంగిపోయిన మావోయిస్టు సభ్యురాలకు సాలువాతో సన్మానం చేసి గౌరవించి ఆమెకు ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ సహకారాలను అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎటపాక సబ్ ఇన్స్పెక్టర్ జి .అప్పలరాజు, 212 బెటాలియన్ సిఆర్పిఎఫ్ సెకండ్ ఇన్ కమాండెంట్ దినేష్ కుమార్, ఎస్బిఐ సింగ్ సుబేదార్ మేజర్, 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్ట్ 22 :**శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని పలు ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గోపాలపురంలో గుడ్డిగూడెం వెళ్ళే రహదారి పక్కనున్న శ్రీ కనక దుర్గా అమ్మవారి ఆలయంలో అర్చకులు ప్రసాద్ అధ్వర్యంలో మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు.అమ్మవారికి కుంకుమ పూజ,అభిషేకాలు,నైవేద్యాలు వంటివి సమర్పించారు.కోరిన కోర్కెలు తీర్చాలని అమ్మవారిని వేడుకొన్నారు.ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పాముల రమణమ్మ తిరుపతయ్య దంపతులు,ఏడుకొండలు నాగలక్ష్మి దంపతులు,పోసి రత్నం రామకృష్ణ దంపతులు,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా చింతూరు లో





**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 22:**జనసేన పార్టీ ఆధ్వర్యంలో కూటమి నాయకులు, చిరంజీవి అభిమానుల సమక్షంలో మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు చింతూరు డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, చిరంజీవి సినీ రంగం, రాజకీయ రంగం, సేవా కార్యక్రమాలలో చూపిన విశేష సేవలను గుర్తుచేసుకున్నారు. అభిమానులు ఆయనను ప్రజల మనసుల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన వ్యక్తిగా అభివర్ణించారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, చిరంజీవి కేవలం సినీ తారగానే కాకుండా, ప్రజా సేవకుడిగా కూడా పేరు గడించారని పేర్కొన్నారు. ముఖ్యంగా రక్తదానం, కంటి దానం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో ఆయన ప్రారంభించిన చిరంజీవి బ్లడ్ బ్యాంక్, చిరంజీవి ఐ బ్యాంక్ దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచినట్టు గుర్తుచేశారు. అభిమానులు భారీగా హాజరై నినాదాలు చేస్తూ, తమ అభిమాన నాయకుడు చిరంజీవి ఆయురారోగ్యాలతో వందేళ్లు జీవించాలని కోరుకున్నారు. ఈ వేడుకలో జనసేన, బీజేపీ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## గుడ్డిగూడెంలో ప్రమాదానికి గురైన ట్రాక్టర్

స్పందించిన 108 సిబ్బంది




**గోపాలపురం, పెన్ పవర్, ఆగస్టు 22:**మండలంలోని గుడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం ట్రాక్టర్ ప్రమాదం చోటు చేసుకుంది. అందులో సుమారు 8 మంది గాయపడ్డారు. స్థానికులు విషయాన్ని 108 సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి గాయపడిన వారిని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అందులో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే గాయపడిన వ్యక్తులకు సకాలంలో 108 సిబ్బంది వైద్య సేవలు అందించడం ద్వారా పెద్ద ప్రమాదం నుంచి తప్పించినట్లు అయింది. బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించడానికి కృషిచేసిన 108 సిబ్బందిని స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, దేవరపల్లి సీఐ నాగేశ్వర్ నాయక్, ఎస్సై మనోహర్, 108 రీజినల్ మేనేజర్ సురేష్, జిల్లా మేనేజర్ దాసరి రాజులు ఈఎంటి విజయ్, పైలట్ నాని లను కొనియాడారు.

## రావులపాలెం గ్రామంలో సంచార జాతుల "స్ఫూర్తి" సమావేశం

సంచార జాతుల పోస్టర్లు ఆవిష్కరించిన నాయకులు





**రావులపాలెం, పెన్ పవర్ ఆగస్ట్ 22:**రావులపాలెం గ్రామంలో సంచార జాతుల స్ఫూర్తి సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బేడ (బుడ్గ) జంగం కులస్తులను ఆహ్వానించి, వారికి స్ఫూర్తి సమావేశానికి సంబంధించిన పోస్టర్ అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎం.ఎ. వేమ్, కోత్తపేట అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ పాల్గొన్నారు.
భారతీయ జనతా పార్టీ సంచార జాతుల కోసం "స్ఫూర్తి" కార్యక్రమాన్ని ఆగస్ట్ 30న విజయవాడ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనుంది. ఆగస్ట్ 31న సంచార జాతుల విముక్త జాతుల దినోత్సవం పురస్కరించుకుని, "సంచార జాతులం సదాచార వారసులం, సంస్కృతుల వారధులం" అనే నినాదంతో ఘనంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు, కళాకారులు, ఉద్యమ నాయకులు, అవార్డు గ్రహీతలు పాల్గొని సత్కారాలు అందిస్తారు.
రాష్ట్ర వ్యాప్తంగా సంచార సంఘాలు, మేధావులు, కుల పెద్దలు, యువత, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి పిలుపునిచ్చింది.
రావులపాలెం సమావేశంలో బెడబుడ్గ జంగం సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ మిరియాల నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ యడవల్లి నరసింహరావు, సంఘ పెద్ద వీర్నాల సత్యనారాయణ, బిజెపి నాయకులు గోనెమడతల కనకరాజు, గంద్రోతు గోవింద్, నందం శ్రీ లక్ష్మీ, వీర్నాల రమణ బాబు పాల్గొని ఆహ్వానం పలికారు.
ఈ కార్యక్రమం ద్వారా సంచార సమాజ సమస్యలు, వారి ఆత్మగౌరవం, చరిత్ర, త్యాగం, పోరాటపటిమలను ప్రజలకు, ప్రభుత్వాలకు పరిచయం చేయడం లక్ష్యంగా ఉంది.

## ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు.

భక్తులతో కిటకిటలాడిన తర్వాత లక్ష్మి అమ్మవారి ఆలయం.





**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 22:**కె.గంగవరం మండలం కోటిపల్లి కోటలో వెలసి ఉన్న శ్రీ ధనధాన్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఘనంగా నిర్వహించారు.ఈ వ్రతాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని ప్రార్థించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని పచ్చి పూలతో ప్రత్యేకంగా అలంకరించగా, సామూహిక కుంకుమపూజ, అభిషేకం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా గంగవరం సొసైటీ అధ్యక్షులు నేమాని సత్యనారాయణ (పిండి కొట్టు సత్తిబాబు) దంపతులు, మండల అధ్యక్షులు ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు దంపతులు, టిడిపి సీనియర్ నాయకులు పప్పుల మసేను వెంకన్న (రేవు శీను), కోటిపల్లి సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు, అయినవిల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నియమాలు పాటించాలి - జిల్లా ఎస్పీ హెచ్చరిక

**భీమవరం ,పెన్ పవర్ ఆగస్టు 22 :** వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడంలో ఎటువంటి అంతరాయం లేకుండా శాంతి భద్రతలు కాపాడాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్., గట్టిగా సూచించారు. "మండపాలకు అనుమతులు తప్పనిసరి – క్యూఆర్ కోడ్ లేకుండా మండపం లేదు" అని ఆయన స్పష్టం చేశారు.
భద్రతా చర్యలు తప్పనిసరి: ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రిపూట కమిటీ సభ్యులు కాపలా ఉండాలి. సీసీ కెమెరాలు తప్పనిసరిగా అమర్చాలి. రోడ్లపై మండపాలు, ట్రాఫిక్కు ఇబ్బందులు కలిగించే బ్యానర్లు అనుమతి లేవు.
సౌండ్ సిస్టమ్స్పై నియంత్రణ: మైకులు ఉదయం 6 నుండి రాత్రి 10 వరకు మాత్రమే. ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ప్రార్థనా మందిరాల వద్ద లౌడ్స్పీకర్లు వాడితే కఠిన చర్యలు.
ఊరేగింపులపై కఠిన నిబంధనలు: కులం–మతం ఆధారంగా రెచ్చగొట్టే నినాదాలు, అసభ్యకర నృత్యాలు, డీజేలు, బాణసంచా నిషేధం. నిమజ్జనానికి వెళ్లే వాహనాలను లైసెన్స్ ఉన్న డ్రైవర్లు మాత్రమే నడపాలి.
నిమజ్జన భద్రత: మార్గం, సమయం ముందుగానే పోలీసులకు తెలియజేయాలి. నిమజ్జన ప్రదేశాల్లో గజ ఈతగాళ్లు, వైద్య సిబ్బంది ఉండేలా కమిటీలు చూసుకోవాలి.
నిబంధనలు అతిక్రమించిన వారిపై ఘోరమైన చర్యలు తప్పవు అని ఎస్పీ స్పష్టం చేశారు.
ఏదైనా సంఘటన జరిగితే వెంటనే డయల్ 112 ద్వారా సమాచారమివ్వాలని ప్రజలకు సూచించారు.



# ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే, నాపై అసత్య ఆరోపణలు చెయ్యడం తగదు



● వైసిపీ ఇంచార్జ్ తోట నరసింహం

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 22:** ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే, నాపై అసత్య ఆరోపణలు చెయ్యడం తగదని వైసిపీ ఇంచార్జ్ తోట నరసింహం అన్నారు. శుక్రవారం జగ్గంపేట వైసిపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మండలంలోని రామవరం-రాజుపాలెం గ్రామాల మధ్య సుమారు 15 కిలోమీటర్ల రహదారి అద్వానంగా తయారై ఉంటే మేము ప్రజల యొక్క సమస్యల మీద పోరాటం చేస్తుంటే మీ కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్న మీరు ఆ రోడ్డు గురించి పట్టించుకోని స్థితిలో మీరు ఉన్నప్పుడు నేను పోరాటం చేస్తే నా పైన మీరు అసత్య ప్రసారాలకు దిగడం మీకు తగునా అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వం లో రహదారి పనులు జరగలేదు అని నేను అనలేదు, అప్పటి నాయకులు వల్ల రహదారి ఆగిపోయింది అన్నానే తప్ప అప్పటి ప్రభుత్వాన్ని అనలేదు.
కానీ ఆ రోజు జరిగిన ర్యాలీలో నేను అన్న మాటలను వక్రీకరించి మీరు తప్పుడుగా ప్రచారం చేసినంత మాత్రాన నా విలువ ఏమి తగ్గిపోదు అని తోట నరసింహం అన్నారు. నేను ఎమ్మెల్యేను పక్కనపెట్టి నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించి కూడా రహదారిని పూర్తి చేయలేకపోయానని మీరు ప్రశ్నించారు.
కానీ నేను నియోజకవర్గ ఇన్చార్జిగా కేవలం ఒక నెల రోజులు మాత్రమే ఉన్నానని నెల రోజుల్లో ఎన్ని కోట్ల రూపాయల పనులు చేయగలను అని నెహ్రూను ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అభివృద్ధిలో కాకినాడ పార్లమెంట్ సభ్యునిగా నా వంతు కృషి కూడా ఉందని తెలియజేశారు.మా అంతర్గత విభేదాల వల్ల రోడ్డు ఆగిపోయిందని, మీరు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు మా మధ్య అంతర్గత వివాదాలు ఏమీ లేవు అని అన్నారు , కమిషన్లు, ముడుపులు, మాకు అలవాటు లేదని వీటిపైన జగ్గంపేట నియోజకవర్గ ప్రజలందరికీ బాగా తెలుసని తోట నరసింహం దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాంజీ.జగ్గంపేట మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా. గండేపల్లి మండల పార్టీ అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ చౌదరి, ఒబిన్ని వీరబాబు, రాష్ట్ర వాలంటీర్ విభాగం అధ్యక్షులు తోట అయ్యన్న, జిల్లా అధికార ప్రతినిధి కరుటూరి శ్రీనివాస్. సీనియర్ నాయకులు తుల్లా రాము. జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రామకుర్తి శ్రీరామ్మూర్తి.జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ వాణిజ్య విభాగ అధ్యక్షుడు కరుటూరి వీర్రాజు. జిల్లా కార్యదర్శి వరపుల సూరిబాబు. నియోజవర్గ శ్రామిక విభాగ అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి. జగ్గంపేట మండల ఉపఅధ్యక్షుడు భూమాడ గణపతి. తదితరులు పాల్గొన్నారువైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచి పొదుపు అలవర్చుకోవాలి...





**బాల్యం నుంచి పొదుపు అలవర్చుకోవాలి**

**విద్యార్థులకు జన్ ధన్ ఖాతాలు**

**-ఏపీజీవీబీ శాఖాధికారి నరసింహ మూర్తి,**

**ఎటపాక,పెన్ పవర్, ఆగస్టు 22:**విద్యార్థి దశ నుంచి పొదుపు చేయడం అలవర్చుకోవాలని తద్వారా కుటుంబాలకు ఆసరాగా నిలుస్తారని ఏపీజీవీబీ సీతాపురం శాఖ అధికారి నరసింహమూర్తి, తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్ అన్నారు. ఎటపాక మండలం సీతాపురం ఏపీజీవీబీ శాఖాధికారి ఆధ్వర్యంలో తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ ఆవరణంలో విద్యార్థులకు జన్ ధన్ యోజన ఖాతాలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ ...కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా జీరో అకౌంట్ ఓపెన్ చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు. ప్రతి విద్యార్థి, ఇతరులు సైతం విధిగా వ్యక్తిగత బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని సూచించారు.వెసులుబాటును బట్టి ప్రతినే ఇంట్లో తల్లిదండ్రులు ఇచే నగదును చిల్లర ఖర్చులకు వృథా చేయకుండా జాగ్రత్త చేసుకొని ఖాతాల్లో జమ చేసుకోవాలని. భవిష్యత్తులో వ్యక్తి గత అవసరాలకు పేరెంట్స్ మీద ఆధార పడాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ ఖాతాలు తెరిచేందుకు ఎటువంటి నగదు చెల్లించాల్సిన పనిలేదని, ఉచితంగా ఓపెన్ చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు కేవలం ఆధార్ కార్డు, రైస్ కార్డు తో పాటు రెండు ఫోటోలు వెంట తెచ్చుకోవాలన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ ఉచితంగా బ్యాంక్ అకౌంట్ తీసుకునే అవకాశం కల్పించిందని, అర్హులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఏపీజీవీబీ శాఖలో ఖాతా తెరవాలని కోరారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం విస్తృత ప్రచారం చేస్తోందని గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఏపీజీవీబీ శాఖ పరిధిలోని, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు పేర్కొన్నారు. ముందుగా తల్లిదండ్రులు పిల్లలకు బ్యాంకుల్లో ఖాతాలు కలిగి ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఏజెన్సీలో అవగాహన పెంచేందుకు శాఖ సిబ్బంది ప్రచారం చేస్తున్నారన్నారు. మైనర్ అకౌంట్లు ఏ విధంగా ఓపెన్ చేస్తారో వివరించారు. మారుమూల గ్రామాల్లో సైతం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బ్యాంక్ మిత్ర లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు ఖాసీం, వరలక్ష్మి, నాగేంద్రమ్మ, ప్రసన్న, జయంతి,వెంకటలక్ష్మి, శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి.




**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 22:** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్షురాలు కాకరపల్లి సునీత మాట్లాడుతూ అంగన్వాడీ ల వేతనాలు పెంచాలని, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా పదోన్నతి కల్పించాలని, సెంటర్లకు ట్యాబ్ లను ఇవ్వాలని, ప్రధాని మంత్రి మాతృ వందనం పథకం నూతనంగా అంగన్వాడీ లకు అప్పగించ రాదని, వెంటనే అంగన్వాడి నాయకులను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ అమలావతి, పి శాంతి, పి నూక రత్నం, ఎం నాగలక్ష్మి, టి రాణి, పి డి ఎస్ కుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మ విభూషణ్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు





**చిరంజీవి అభిమాని సంఘం జనసేన ఆధ్వర్యంలో**

**టీ నర్సాపురం, పెన్ పవర్, ఆగస్టు 22:** చిరంజీవి పుట్టినరోజును మండలకేంద్రంలోఘనంగాశు క్రవారంనిర్వహించారు జనసేన మండల అధ్యక్షులు అడపా నాగరాజు చిరంజీవి పుట్టినరోజు వేడుక కేకుకట్ చేసికార్యక్రమాన్నిప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవి ఎందరికో ఆదర్శమన్నారు.ఒక నటుడు గానే కాకుండా రక్తదాన కార్యక్రమాల్లో ఆయన ముందున్నరన్నారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారాచిరంజీవి జాతీయస్థాయిఅవార్డులు పొందడం విశేషం అన్నారు.
ఈ కార్యక్రమంలో చిరంజీవి మెగా అభిమాని మరియు వెంకట నాగేశ్వరరావుప్రసంగించారు.జనసేన నాయకులు నవీన్ జయరాజుగ్రామ అధ్యక్షులు పాలేటి సత్యనారాయణ,
గుడిసెశ్రీను,శ్రీకాంత్,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం చైర్మన్ జన్మదిన వేడుకలు



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 22:** శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కంచిపల్లి అబ్బులు జన్మదినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఆయనను పోలవరం నేతలు కలిసి కండువాతో సత్కరించి,పుష్పగుచ్చానందించి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం శ్రీ సుబ్బాలమ్మ నూకాలమ్మ రాజ్యలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం పాలకమండలి చైర్మన్ అప్పన వీరన్న, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు
వరదా సూరిబాబు,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ ఉపాధ్యక్షుడు నందిపాటి శ్రీనివాస్, అమలాపురం ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కోశాధికారి శ్రీకాకోలపు రాంపండు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయాలి.

● వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 22:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మాజీ మంత్రి, వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసం లో మండల కన్వీనర్ లు, నియోజకవర్గ అనుబంధ కమిటీ విభాగాల సభ్యులుతో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సామాజిక వర్గాల ప్రకారం ఉత్సాహంగా పనిచేసే కార్యకర్తలను గ్రామాల్లో, బూత్ కమిటీల్లో గుర్తించాలని సూచించారు. ఈ జాబితాను త్వరలోనే పూర్తి చేయాలన్నారు. పదవులు కేటాయించిన వారంతా గ్రామస్థాయిలో కార్యకర్తలతో మమేకమై పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలోను పాల్గొనేలా చైతన్యం తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొల్లు దివాణం, శిగడం వెంకటేశ్వరరావు, గుడాల వెంకటరత్నం, రామిశెట్టి నాని, నరాల శ్రీను, సరమర్ల మధుబాబు, గొల్లు వెంకటరమణ, సకురు గుర్రాజు, నడిగట్ల త్రిమూర్తులు నియోజకవర్గంలోని పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# చిరంజీవిని యువత ఆదర్శంగా తీసుకోవాలి-సువర్ణ రాజు



**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్ట్ 22 :**చిరంజీవి వంటి మహోన్నత వ్యక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు.సినీ నటుడు,సంఘ సేవకుడు కే.చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకను గోపాలపురంలో శుక్రవారం నిర్వహించారు.చిరంజీవి అసోసియేషన్ మండల శాఖ అధ్యక్షులు సూర్య భగవాన్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సువర్ణ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ చిరంజీవి స్వశక్తితో కిందిస్థాయి నుండి అందనంత ఎత్తుకి ఎదిగారన్నారు.అయితే బ్లడ్ బ్యాంక్,నేత్రదానం వంటివి స్థాపించి ఎంతోమందికి ప్రాణాలను నిలబెట్టిన మహానుభావుడుగా చరిత్రలో నిలిచిపోయారన్నారు.అటువంటి గొప్ప వ్యక్తిని ప్రతి ఒక్కరూ తీసుకుని తీసుకుని సమాజసేవలో భాగస్వాములు కావాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా భారీ కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అలాగే నియోజకవర్గంలోని దేవరపల్లి,నల్లజర్ల మండలాల్లో సైతం చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా దేవరపల్లి,కృష్ణంపాలెం గ్రామాల్లో ఉన్న వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు.అలాగే చిరంజీవి చిత్రపటానికి కొన్నిచోట్ల పాలాభిషేకం చేయడంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం సైతం చేపట్టినట్టు సువర్ణరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,చిరంజీవి యూత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్యాకేజీపై అవకతవకలు, కేవలం ఆదివాసులకే ఇవ్వాలి- కుంజా శ్రీను



**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 22:**పోలవరం పునరావాస ప్యాకేజీల పంపిణీ విషయంలో భారీ అవకతవకలు జరుగుతున్నాయని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తీవ్ర విమర్శలు చేశారు. ఐదవ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ మైదాన ప్రాంతాల నుండి 1970 తర్వాత ఏజెన్సీ ప్రాంతాల్లోకి వలసలు వచ్చిన నాన్ ట్రైబల్స్ స్థిర నివాసాలు, అక్రమ కట్టడాలు, వ్యాపారాలు నిర్మించుకుని ఆదివాసి చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని ఆయన మండిపడ్డారు. అలాంటి వారికి పోలవరం ప్యాకేజీ ఇవ్వటం ప్రభుత్వం అక్రమాలను ప్రోత్సహించినట్లే అవుతుందని విమర్శించారు. నాన్ ట్రైబల్స్ కుట్రపూర్వకంగా ఒకే కుటుంబానికి ఐదు నుండి పది రకాల ఇళ్లు, వ్యాపారాలు ఉన్నట్లు తప్పుడు పద్ధతిలో నమోదు చేసుకుని ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని, అధికారులు కూడా కమిషన్ కోసం ఈ అవకతవకల్లో పాలుపంచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ఇచ్చిన ప్యాకేజీల్లోనూ ఇలాంటి తప్పులు జరిగినప్పటికీ, ప్రస్తుతం మాత్రం మరింత స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రజాధనాన్ని వృథా చేయకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన ఆయన, పోలవరం ప్యాకేజీ కోసమే ఇటీవల ముంపు మండలాల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను పిడిఎఫ్ లిస్టులో చేర్చిన నాన్ ట్రైబల్స్‌ను తొలగించాలని కోరారు. తప్పుడు పద్ధతులు అనుసరించి లిస్టులో చేర్చిన అధికారులు, నాన్ ట్రైబల్స్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం ప్యాకేజీ కేవలం ఆదివాసులకు, అలాగే పూర్వం నుండి ఏజెన్సీ ప్రాంతాల్లో స్థిరంగా నివసిస్తున్న నాన్ ట్రైబల్స్‌కే ఇవ్వాలి. అక్రమంగా వలస వచ్చిన వారికి ఒక్క రూపాయి ఇవ్వకూడదు అని కుంజా శ్రీను స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ మొత్తం వ్యవహారంపై సిబిసిఐడితో విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## జిల్లాలో సరిపడా ఎరువులు సరఫరా ఉంది: కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ పెన్ పవర్, ఆగస్టు 23:** జిల్లాలో సరిపడా ఎరువులు సరఫరా అవుతున్నాయని, ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ షణ్మోహన సగిలి ఒకప్రకటనలో తెలిపారు.

జిల్లా లో సాగుకు సరిపడా ఎరువులను ఎప్పటికప్పుడు సరఫరా అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో యూరియా 3397 మెట్రిక్ టన్నులు, డిఏపి 1377 మెట్రిక్ టన్నులు , ఎం ఒ పీ 1000 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 5874 మెట్రిక్ టన్నులు , ఎస్ ఎస్ పి 1407 మెట్రిక్ టన్నులు మొత్తం జిల్లాలో 13055 మెట్రిక్ టన్నులు ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు.రైతులందరికీ ఎరువులు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లో ఎరువుల కృత్రిమ సృష్టించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగాన్ని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని, మోతాదుకు మించి ఎరువుల వినియోగం జరగకుండా వ్యవసాయ శాఖ సిబ్బంది పర్యవేక్షించా లన్నారు. ఎరువుల అక్రమ రవాణా వంటి చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్ కు అవసరమైన ఎరువులు నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరతా లేదని, ఈ విషయాన్ని గ్రామ స్థాయిలోని వ్యవసాయాధికారులు రైతులకు తెలియ చేయాలన్నారు. జిల్లాలో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని, అంతేకాక ఎవరైనా డీలర్లు ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ చేసినా, అధిక ధరలకు అమ్మినా వారిపై కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఆర్డీఓ మల్లిబాబు కు అస్వస్థత



**కాకినాడ/పెద్దాపురం పెన్ పవర్ ఆగస్టు 23:**కాకినాడ జిల్లా , కాకినాడ ఆర్డీఓ ఎస్ మల్లి బాబు శుక్రవారం ఆకస్మికంగా అస్వస్థతకు గురయ్యారు. శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను ముందుంచుకుని, సామర్లకోటలో జరుగనున్న బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న సమయంలో మల్లిబాబు అకస్మాత్తుగా తలతిరిగి కాస్త అస్వస్థతకు లోనయ్యారు.
అత్యవసరంగా అక్కడే ఉన్న రెవిన్యూ సిబ్బంది అప్రమత్తమై ఆర్డీఓ మల్లిబాబును తక్షణమే సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు ప్రభుత్వం వైద్యులు చికిత్స అందిస్తున్నారు. డాక్టర్ల పర్యవేక్షణలో ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యవర్గాలు తెలిపాయి.సీఎం పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు పరిశీలనలో పాల్గొన్న సమయంలో ఈ అనుకోని సంఘటన చోటుచేసుకో వడంతో అధికారులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మత్తు పదార్థాల ముప్పు నుంచి విద్యార్థులు దూరంగా ఉండాలి...

- ఎన్డీపీఎస్ చట్టం పై విద్యార్థులకు సూచనలు..
- దేవీపట్నం ఎస్ఐ షరీఫ్ అవగాహన కార్యక్రమం...







**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు22:**దేవీపట్నం మండలంలోని కొత్తవీధి బాలురుల ఆశ్రమ పాఠశాలలో పోలీసు విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడగా,దేవీపట్నం ఎస్ఐ షరీఫ్ విద్యార్థులకు ఎన్డీపీఎస్ చట్టం పై విపులంగా వివరించారు.మత్తు పదార్థాలు వాడితే ఆరోగ్యాన్ని కోల్పోవడమే కాకుండా కుటుంబాలు, సమాజం కూడా దెబ్బతింటుందని,చట్టపరంగా కూడా కఠినమైన శిక్షలు ఎదురవుతాయని ఆయన విద్యార్థులకు తెలియజేశారు.చిన్న వయసులోనే మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్తు చీకటిమయం అవుతుందని హెచ్చరిస్తూ,ఎవరైనా ఇటువంటి అక్రమ చర్యలు గమనించినపుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొని మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన పొందారు.

# పి.ఎమ్. ఉషా పథకంలో భాగంగా.....






**ఏలేశ్వరంలో ఎంట్రీ విస్టా-2025 నేషనల్ వర్క్ షాప్.**

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 22:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉచ్ తర శిక్షా అభియాన్ (పి.ఎమ్. ఉషా) పథకంలో భాగంగా ఎంట్రీ విస్టా-2025 నేషనల్ వర్క్ షాప్ స్థానిక లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. హైబ్రిడ్ మోడ్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జాతీయస్థాయి వివిధ రంగాలకు చెందిన రిసోర్స్ పర్సన్స్ హాజరయ్యారు.
జాయింట్ డైరెక్టర్ ఏపీ సి సి ఈ డా. సిహెచ్. కృష్ణ ఆన్లైన్ లో ఈ సమావేశానికి హాజరైన విద్యార్థులకు అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విశాఖపట్నం కు చెందిన ఆంధ్ర యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ బల్ల అప్పారావు కీనోట్ స్పీకర్గా వ్యవహరించి జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలు, నైపుణ్య శిక్షణ విషయాల్లో ప్రభుత్వ సహాయ సహకారాలు వంటి అంశాలను విద్యార్థులతో చర్చించారు. వీరితోపాటు న్యూఢిల్లీకి చెందిన డా. అలోక్ కుమార్ , విశాఖపట్నం కు చెందిన ప్రొఫెసర్ వై వి వి ఎస్ ఎస్ ఎస్. వరప్రసాద్, మహారాష్ట్రకు చెందిన టి. అనంతరావు, కాకినాడకు చెందిన అనిరుద్ సిస్టా లు హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యవస్థాపకులుగా ఏవిధంగా ఏదగాలి అనే విషయాలపై విశదీకరించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వాటికి పదును పెట్టి వ్యాపార రంగం లో అడుగు పెట్టి విజయాలను సాధించాలని, బ్యాంకింగ్ రంగం అందిస్తున్న సహాయ సహకారాలను అందుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. వ్యాపార పెట్టుబడుకు పేదరికం అడ్డం కాకూడదని తన ఆలోచనలు అమలు చేయడానికి బ్యాంకింగ్, ప్రభుత్వ రంగాల నుండి సహాయ సహకారాలు, సంబంధిత పథకాల గురించి వారు తెలియజేశారు. ఆన్లైన్, ఆఫ్ లైన్ పద్ధతిలో జరిగిన ఈ వర్క్ షాప్ కు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ, పిజి కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రీన్ స్టార్టప్ అనే అంశంపై జరిగిన పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటీషన్ కు అనేకమంది విద్యార్థులు తమ పోస్టర్స్ ను సమర్పించారు. ఈ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి 5000 రూపాయలు ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కె. వి. సత్య భార్గవి, ఎ. పరిమళ కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతి 3000 రూపాయలు జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, తృతీయ బహుమతి 2000 రూపాయలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల తుని విద్యార్థులు వై. వి. వైష్ణవి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి చెన్నారావు హాజరై విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి,శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ కళాశాలకు సంబంధించిన అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం వర్క్ షాప్ కన్వీనర్ లు డా. ప్రయాగ మూర్తి ప్రగడ, కె. సురేష్ ఆర్గనైజర్లు కె. వెంకటేశ్వర రావు, వి. రామారావు, సభ్యులు డా. మదిన సాహెబ్ షేక్, డా. వి.వి.వి. శివ ప్రసాద్, కె. శ్రీలక్ష్మి, బి. వీర భద్రరావు, డా. కె. వి. బంగారాజు, కుమారి మేరీ రోసిలిన, సిహెచ్. పుష్ప, పి. సతీష్ ప్రసాద్, ఎస్. రాజేష్, అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.






# ఆదర్శ హై స్కూల్లో స్కాలర్షిప్ టెస్ట్






**120 మంది విద్యార్థులు టెస్ట్ కి హాజరు**

**గంగవరం, పెన్ పవర్ ,ఆగస్టు 22:**తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి ఆదర్శ హై స్కూల్ లో శుక్రవారం జెసిఐ ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యార్థులకు స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహించారు. జె సి ఐ జోనల్ ప్రెసిడెంట్ ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ జె ఎఫ్ ఎస్ సంతోష్ కుమార్, జే సి ఐ ఫస్ట్ లేడీ ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ జాయింట్ సెక్రెటరీ జెఎఫ్టి ప్రవల్లిక ,జెసిఐ కాకినాడ ఆదర్శ డైమండ్స్ ప్రెసిడెంట్ వినిల్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహించారు. గత నెలలో నిర్వహించిన రిజిస్ట్రేషన్ లో 120 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ తీసుకొనుగా వారికి శుక్రవారం మ్యాథ్స్ సైన్స్ జనరల్ నాలెడ్జి సంబంధించిన ప్రశ్నల తో టెస్ట్ నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ తెలిపారు. టెస్ట్ కు హాజరైన విద్యార్థులందరికీ ఆదర్శ కాలేజీ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధరావు, కోఆర్డినేటర్ శ్రీనివాస్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ స్కాలర్షిప్ టెస్ట్ ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకురాలు ప్రసన్నను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.




# సేవా కార్యక్రమాల్లో మెగాస్టార్ అభిమానులు.









**ఘనంగా చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు.**

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 22:** మెగాస్టార్ కొణిదెల చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలను మండల చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిరంజీవి ఫ్యాన్స్ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ తెలుగు సినీ ఇండస్ట్రీ గాడ్ ఫాదర్ చీరంజీవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాం అన్నారు. సినీ నటుడు గానే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ లకు శ్రీకారం చుట్టి ఎంతోమంది ప్రజలను ఆదుకున్న గొప్ప మనసున్న మగమహారాజు చిరంజీవి అన్నారు. మెగాస్టార్ స్ఫూర్తితోనే 70వ పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని మెగా అభిమానులు అందరూ వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. తొలుత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పాలు, పళ్ళు పంచిపెట్టారు.మధ్యాహ్నం భవిత దివ్యాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి,విద్యార్థులకు భోజనాలు స్వయంగా మెగా అభిమానులు వడ్డించి దివ్యాంగులకు తినిపించారు.ఈకార్యక్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు ముచ్చర్ల విజయ్ రమేష్,లోగీసు శేఖర్,సిరిపురపు రాజేష్,అనంతరపు రాజు,బిగ్ బాస్,మసిరపు నాగేశ్వరరావు,ఎండగుండి నాగబాబు,ఆతం అప్పారావు,కోరాడ రాజు, జంగా ధనబాబు,గొల్లపల్లి త్రినాధ్, మెగా అభిమానులు పాల్గొన్నారు.

### యుఎస్ ఓపెన్ డ్రా రిలీజ్.. అందరి చూపు ఆ ముగ్గురిపైనే..

# తొలి రౌండ్‌లోనే జొకోవిచ్‌కు టఫ్ ఫైట్



**హైదరాబాద్ పెన్ పవర్:** టెన్నిస్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్న యూఎస్ ఓపెన్ డ్రా వచ్చేసింది. ఆదివారం (ఆగస్టు 24) నుంచి మొదటి రౌండ్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ గా వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్ సిన్నర్ బరిలోకి దిగనున్నాడు. హార్డ్ కోర్ట్ లో తిరుగులేకుండా దూసుకెళు_న్న సిన్నర్ మరో టైటిల్ పై కన్నేశాడు. 2024లో హార్డ్ కోర్ట్ లో జరిగిన రెండు గ్రాండ్ స్లామ్స్ టైటిల్స్ తో పాటు ఈ ఏడాది హార్డ్ కోర్ట్ లో జరిగిన ఆస్ట్రేలియా ఓపెన్ ను సిన్నర్ కైవసం చేసుకున్నాడు. తిరుగులేని ఫామ్ లో ఉన్న ఈ ఇటలీ ప్లేయర్ హాట్ ఫేవరేట్ గా బరిలోకి దిగబోతున్నాడు. తొలి రౌండ్ లో కోప్రివ్ తో సిన్నర్ టైటిల్ వేట ప్రారంభించనున్నాడు. జొకోవిచ్, అల్కరాజ్ లేకపోవడంతో తన డ్రా లో లేకపోవడంతో అలవోకగా ఫైనల్ కు చేరుకునే అవకాశం కనిపిస్తోంది. సెర్బియా లెజెండ్ నోవాక్ జొకోవిచ్ 38 ఏళ్ళ వయసులో గ్రాండ్ స్లామ్ సాధించాలని ఆరాటపడుతున్నాడు. జొకోవిచ్ కు రెండేళ్లుగా గ్రాండ్ స్లామ్ టైటిల్ లేదు. ఎలాగైనా యూఎస్ ఓపెన్ గెలిచి తిరిగి పుంజుకోవాలని భావిస్తున్నాడు. తొలి రౌండ్ లోనే ఈ సెర్బియా స్టార్ కు కఠినమైన డ్రా ఎదురైంది. 19 ఏళ్ళ లెర్నర్ టియెన్‌తో తన తొలి మ్యాచ్ ఆడనున్నాడు. టియెన్ 2025 ఆస్ట్రేలియన్ ఓపెన్ నాలుగో రౌండ్ లో డేనియల్ మెద్వెదేవ్‌ను ఓడించాడు.

స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్‌తో రీల్లీ ఒపెల్కాతో తన తొలి మ్యాచ్ ఆడనున్నాడు. నాలుగో రౌండ్ లో 2021 ఛాంపియన్ డేనియల్ మెద్వెదేవ్ తో తలపడే అవకాశం ఉంది. ఇటీవలే టొరంటో టైటిల్ గెలిచి ఊపు మీదున్న బెన్ షెల్టన్ లేదా 2022 ఫైనలిస్ట్ కాస్పర్ రూడ్ లలో ఒకరితో క్వార్టర్ ఫైనల్స్ ఆడనున్నాడు. సెమీస్ లో జొకోవిచ్, ఫైనల్లో సిన్నర్ ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. టేలర్ ఫ్రిట్జ్,అలెగ్జాండర్ జ్వెరెవ్, జాక్ డ్రేపర్,బెన్ షెల్టన్ తొలి గ్రాండ్ స్లామ్ సింగిల్స్ టైటిల్ గెలవాలనే ఆశతో ఉన్నారు. 2014 ఛాంపియన్ మారిన్ సిలిక్ అలెగ్జాండర్ బుబ్లిక్‌తో తలపడనున్నాడు.

# అసాధ్యం అనుకుంటే అద్భుతం జరిగింది.. 29 బంతుల్లోనే 102 పరుగులు ఫినిష్



**హైదరాబాద్ పెన్ పవర్:** టార్గెట్ 40 బంతుల్లో 102 పరుగులు.. కొట్టాల్సిన రన్ రేట్ 15 ఉంది. క్రీజ్ లో పెద్దగా హిట్టింగ్ చేయలేని జోర్డాన్ కాక్స్, సామ్ కరణ్. ఇలాంటి పరిస్థుల మధ్య ఆ జట్టు గెలవడం దాదాపుగా అసాధ్యం. ఒకవేళ గెలిచినా చివరి వరకు మ్యాచ్ వెళ్లడం ఖాయం. కానీ హండ్రెడ్ లీగ్ లో సంచలనం చోటు చేసుకుంది. ట్రెంట్ రాకెట్స్ పై ఓవల్ ఇన్విన్సిబుల్స్ అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. చివరి 40 బంతుల్లో 102 పరుగులు చేయాల్సిన దశలో టార్గెట్ మరో 11 బంతులు మిగిలించి ఫినిష్ చేయడం హైలెట్ గా మారింది. జోర్డాన్ కాక్స్ (58), సామ్ కుర్రాన్ (54) ధాటికి ట్రెంట్ రాకెట్స్ బౌలర్ల వద్ద సమాధానమే లేకుండా పోయింది. ఛేజింగ్ లో ఓవల్ ఇన్విన్సిబుల్స్ కు మంచి ఆరంభం దక్కలేదు. మొదటి 60 బంతులు ముగిసేసరికి కేవలం 70 పరుగులు మాత్రమే చేసింది. అయితే ఇక్కడ నుంచి అసలు విధ్వంసం మొదలైంది. 60 నుంచి 65 మధ్య 19 పరుగులు వచ్చాయి. కాక్స్ ఒక సిక్స్ కొడితే కరణ్ రెండు సిక్సర్లకు కొట్టాడు. ఆ తర్వాత సామ్ కుక్ వేసిన ఓవర్లో ఏకంగా 32 పరుగులు వచ్చాయి. అతను వేసిన 5 బంతుల్లో ఏకంగా 32 పరుగులు రావడంతో మ్యాచ్ ఒక్కసారిగా ఇన్విన్సిబుల్స్ వైపు మళ్లింది. రెండు 60 నుంచి 70 బంతుల మధ్య 51 పరుగులు రావడం విశేషం. స్టయినీస్ (81-85) వేసిన ఓవర్లో 25 పరుగులు రావడంతో మ్యాచ్ పై ట్రెంట్ రాకెట్స్ ఆశలు వదిలేసుకుంది. 87, 88 బంతులకు ఫోర్లు కొట్టి కాక్స్ జట్టుకు థ్రిల్లింగ్ విక్టరీ అందించాడు. అంతకముందు మొదట బ్యాటింగ్ చేసిన ట్రెంట్ రాకెట్స్ నిర్ణీత 100 బంతుల్లో 7 వికెట్లకు 171 పరుగులు చేసింది. రాకెట్స్ ఇన్నింగ్స్‌ను జో రూట్ (41 బంతుల్లో 76) టాప్ స్కోరర్ గా నిలిచాడు. లిండే 8 బంతుల్లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్ తో 25 పరుగులు చేసి మెరుపులు మెరిపించాడు. లక్ష్య ఛేదనలో ఓవల్ ఇన్విన్సిబుల్స్ మరో 11 బంతులు మిగిలి ఉండగానే 4 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసి విజయం సాధించింది.

# చిన్నస్వామిలో వరల్డ్ కప్ మ్యాచ్‌లు లేవు.. వేరే స్టేడియానికి తరలించిన ఐసీసీ



**హైదరాబాద్ పెన్ పవర్:** సెప్టెంబట్ 30 నుంచి ప్రారంభం కానున్న ఐసీసీ విమెన్స్ వరల్డ్ కప్ వేదికలో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న ఈ మెగా టోర్నీకి బెంగళూరులోని ఐకానిక్ ఎం. చిన్నస్వామి స్టేడియం ఆతిథ్య హక్కులను కోల్పోయింది. ఈ స్టేడియంలో మ్యాచ్ లు జరగవని ఐసీసీ శుక్రవారం (ఆగస్టు 22) కన్ఫర్మ్ చేసింది. 2025 జూన్ 4న చిన్నస్వామి స్టేడియంలో విషాదం చోటు చేసుకోవడమే ఇందుకు కారణం. చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ విజయోత్సవ వేడుకల తర్వాత జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. 32000 సీటింగ్ కెపాసిటీ ఉన్న చిన్నస్వామి స్టేడియంలో ఇకపై క్రికెట్ ఆడే సూచనలు కనిపించడం లేదు. ఇందులో భాగంగా ఈ స్టేడియంలో వరల్డ్ కప్ మ్యాచ్ లు కూడా వేరే స్టేడియానికి మార్చారు. ఈ స్టేడియంలో జరగాల్సిన ఐదు మ్యాచ్‌లను ఇప్పుడు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంకు తరలించారు. షెడ్యూల్ ప్రకారం టోర్నమెంట్ తొలి మ్యాచ్ తో పాటు సెమీఫైనల్ జరగాల్సి ఉంది. "ఊహించని పరిస్థితుల కారణంగా షెడ్యూల్‌ను సర్దుబాటు చేసి వేదికను మార్చాల్సి వచ్చింది. అత్యుత్తమ మ్యాచ్ లను అందించగలిగే ఐదు ప్రపంచ స్థాయి వేడుకలు ఉండడం మాకు సంతోషంగా ఉంది".అని ఐసిసి చైర్మన్ జే షా అన్నారు.ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ .. ఈ జట్లు వరల్డ్ కప్ కోసం పోటీ పడనున్నాయి. ఆస్ట్రేలియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. సొంత దేశంలో టోర్నీ కావడంతో భారత్ హాట్ ఫేవరెట్. భారత్ చివరగా 2013లో ప్రపంచ్ కప్?కు ఆతిథ్యం ఇవ్వగా.. ఈ టోర్నీలో ఇండియా ఉమెన్స్ టీమ్ గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. 2017లో లార్డ్స్‌లో జరిగిన ఫైనల్‌లో ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోవడంతో వన్డే వరల్డ్ కప్ భారత మహిళలకు కలగానే మిగిలింది. ఈ సారి టోర్నీ భారత్?లోనే జరుగుతుండటంతో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన టైటిలే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. మొత్తం ఎనిమిది జట్లు పాల్గొనే ఈ టోర్నీ 2025, సెప్టెంబర్ 30 నుంచి 2025 నవంబర్ 2 వరకు భారత్, శ్రీలంకలోని ఐదు వేదికలలో హైబ్రిడ్ మోడ్?లో జరగనున్నట్లు ఐసీసీ వెల్లడించింది. భారత్?లోని ముంబై, గౌహతి, ఇండోర్, విశాఖపట్నం స్టేడియాల్లో మ్యాచులు జరగనున్నాయి. పాకిస్తాన్ తమ మ్యాచ్‌లను శ్రీలంక కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో ఆడనుంది. భద్రతా కారణాల దృష్ట్యా పాక్ వెళ్లేందుకు భారత జట్టు నిరాకరించింది. దీంతో టోర్నీని హైబ్రిడ్ మోడ్?లో నిర్వహించి.. భారత్ ఆడే మ్యాచులను దుబాయ్ వేదికగా నిర్వహించారు.

# నటవారసుడంటే పడి చస్తున్న లారిస్సా బోనెస్సి

పూనమ్ బజ్వా ఫ్యాషన్‌కి నిప్పు పెడుతోంది





సోనమ్ బజ్వా దీవెనలలో నివసిస్తున్నారు



కింగ్ ఖాన్ షారూఖ్ వారసుడు ఆర్యన్ ఖాన్ తెరకెక్కించిన 'ది బాలిలిలిడ్స్ ఆఫ్ బాలీవుడ్' ప్రోమో ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ప్రోమోలో దర్శకుడిగా ఆర్యన్ ఖాన్ ప్రతిభను చూపాడని ఇండస్ట్రీ వర్గాలు ప్రశంసించాయి. ముఖ్యంగా టీజర్ విడుదలైన తర్వాత, కరణ్ జోహార్ - అనన్య పాండే సహా పలువురు సినీ ప్రముఖులు ఆర్యన్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. వెబ్ సిరీస్ రాక కోసం ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తున్నామని ప్రకటించారు.

అయితే ఇండస్ట్రీ వర్గాల నుంచి ప్రశంసల సంగతి అటుంచితే, ఆర్యన్ జీవితంలో అత్యంత ముఖ్యమైన వ్యక్తి లారిస్సా బోనెస్సీ ప్రశంస గురించే ప్రపంచం ఎక్కువగా పట్టించుకుంటోంది. ఆర్యన్ విదేశీ బ్యూటీ లారిస్సాతో డేటింగ్ చేస్తున్నట్లు పుకార్లు చాలా కాలంగా ఉన్నాయి. బ్రెజిలియన్ బ్యూటీ ఆర్యన్ తో సాన్నిహిత్యాన్ని ఎక్కువగా కోరుకుంటోంది. అందుకే ఇప్పుడు లారిస్సా పొగడ్త మీడియా హెడ్ లైన్స్ లోకి వచ్చింది.

ఇంతకీ లారిస్సా ఏమని పొగిడేసింది? అంటే... టీజర్ యూట్యూబ్ లో విడుదల కాగానే... "అన్‌స్టాపబుల్.., సాటిలేనిది.. నిజంగా ప్రపంచంలో చ1! గర్వించదగిన ప్రయత్నం.. తక్కువ అంచనాతో ఎక్కువగా రీచ్ అవుతుంది!" అంటూ వ్యాఖ్యను జోడించింది. ఆర్యన్ విషయంలో లారిస్సా మరీ ఇంతగా ఎందుకు ఎమోషనల్ అవుతోంది? అనేది అందరిలో సందిగ్ధతను నింపుతోంది. అసలింతకీ ఆర్యన్ తో లారిస్సా బాండింగ్ ఎలాంటిది? అనేది స్పష్టం కావాల్సి ఉందని నెటిజనులు వ్యాఖ్యానిస్తున్నారు.లారిస్సా బోనెసి ఎవరు? అంటే.. ప్రముఖ నటి కం మోడల్. 1990 మార్చి 28న బ్రెజిల్‌లో జన్మించిన ఈ బ్యూటీ బాలీవుడ్, టాలీవుడ్ కి సుపరిచితురాలు. రాజ్ అండ్ డి.కె 2013 యాక్షన్ కామెడీ 'గో గోవా గాన్'లో కనిపించింది. టాలీవుడ్ లో సాయి ధరమ్ తేజ్ యాక్షన్-కామెడీ తిక్కలో కథానాయికగా ఆడిపాడింది. ఇవేగాక కొన్ని సౌత్ సినిమాల్లోను నటించింది. ఓలే, లాంకోమ్, లెవిస్ వంటి కొన్ని టాప్ బ్రాండ్స్ ప్రకటనల ప్రచారాలలో కూడా భాగమైంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com